ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -136 | పేజీలు - 8 | వెల ₹03/- | బుధవారం 2 సెప్టెంబర్ 2026

పెన్షన్లతో ఆర్థిక భరోసా



మొగల్తూరులో చంద్రబాబు

బటన్ నొక్కడం కాదు..

ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నాం:

పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి

మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, డ్వాక్రా సంఘాలకు ప్రోత్సాహం అందిస్తామని హామీ

నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే తన ఆశయమని స్పష్టీకరణ

పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా



నర్సాపురం సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్).

"గత పాలకులు బటన్ నొక్కి చేతులు దులుపుకొన్నారు, రోడ్ల నిండా గుంతలు పెట్టారు. కానీ మేం అలా కాదు.. ప్రతి అవ్వాతాత ఇంటికి వచ్చి వారికి గౌరవంగా పెన్షన్ అందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు సూత్రాలతో ముందుకు సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గంలోని మొగల్తూరులో మంగళవారం నిర్వహించిన 'పేదల సేవలో ప్రజా వేదిక' కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఆయన ప్రారంభించి ప్రసంగించారు.గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఉండేదని, తమ ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికిందని చంద్రబాబు అన్నారు. వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేసిన గత పాలకుల తీరును ఆయన తప్పుబట్టారు. ఇప్పుడు తాము నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి, పెంచిన పెన్షన్లను అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు, 31 ఏళ్ల క్రితం ఇదే రోజు (సెప్టెంబరు 1) ఉమ్మడి **మిగతా 2లో...**

దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు

స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

బంగారాన్ని అనవసరంగా కొనకండి

డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి

దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం

ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్).

భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. **మిగతా 2లో...**

నేడు ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు

పాయకరావుపేట పేట వద్ద రెగ్యులేటర్ ఆన్ చేసి గోదావరి జలాలకు జల హారతి ఇచ్చి స్వాగతం పలకనున్న సీఎం



అమరావతి, సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్).

ఏలేరు, పంపా, తాండవ, వరాహ, శారద నదులను దాటుకుంటూ ఎడమ కాల్వ ద్వారా గోదావరి జలాలు పారనున్నాయి. తూర్పు కనుమల్ని తొలిచి, క్లిష్టమైన భౌగోళిక ప్రాంతాలను అధిగమిస్తూ పోలవరం లెఫ్ట్ మెయిన కెనాల్ నిర్మాణ పనులు చేపట్టారు. **మిగతా 2లో...**

రాజకీయాల్లో మార్పు కోసమే

నేడు 'జనసేన యువజన విభాగం' ఆవిష్కరణ

నేడు (సెప్టెంబరు 2) పవన్ కల్యాణ్ జన్మదినం


జనసేన యువజన విభాగం ప్రారంభం

పిఠాపురంలో ప్రధాన కార్యక్రమం, రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవాలు

రాజకీయాల్లో మార్పు కోసమే యువజన విభాగం ఏర్పాటు అన్న నాదెండ్ల

సాంకేతిక కారణాలతో పవన్ సందేశం ఉండకపోవచ్చని వెల్లడి

స్థానిక ఎన్నికల్లో యువతకు, మహిళలకు పెద్దపీట వేస్తామని హామీ



అమరావతి, సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్).

జనసేన పార్టీ తన రాజకీయ ప్రస్థానంలో కీలక అడుగు వేస్తోంది. పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదినమైన సెప్టెంబర్ 2న 'జనసేన యువజన విభాగం'ను అధికారికంగా ఆవిష్కరించనుంది. రాజకీయాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా, "దేశమే ఫస్ట్" అనే **మిగతా 2లో...**

వచ్చే సెప్టెంబరుకు 100 శాతం అక్షరాస్యత

అక్షర ఆంధ్రకు అద్భుత ఫలితాలు.. : మంత్రి నారా లోకేశ్

పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖలపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష



అమరావతి, సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్).

రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసి, సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం ఉద్యమంలా సాగుతోందని, దీని ద్వారా వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి రాష్ట్రాన్ని వంద శాతం అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా నిలపాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో మంగళవారం పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖల ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేశ్ సుదీర్ఘంగా సమీక్షించారు. **మిగతా 2లో...**

రెడ్‌క్రాస్‌లో విశిష్ట సేవలకు జిల్లా కలెక్టర్ రాజకుమారికి గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం

2లో.



ఎపిలో సర్ గడువు పొడిగింపు

సెప్టెంబర్ 10వ తేదీ వరకు అవకాశం



అమరావతి, సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్).

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం గడువు పొడిగించింది. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి చేసిన అభ్యర్థన మేరకు ఎస్ఐఆర్ షెడ్యూల్‌లో కీలక మార్పులు చేసింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితాపై ÷-లకెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలుకు సెప్టెంబర్ 10వ తేదీ వరకు అవకాశం కల్పించింది. **మిగతా 2లో...**

ఢిల్లీకి చేరిన కొండా పంచాయితీ

హైకమాండ్ నుంచి సురేఖకు పిలుపు..! కేసీ వేణుగోపాల్‌తో సురేఖ భేటీ చాన్స్!

రాజకీయ ప్రకంపనలు రేపుతున్నపరిణామాలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్).

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మరోసారి రాజకీయ ఉత్కంఠ తీవ్ర స్థాయికి చేరుకుంది. మంత్రి కొండా సురేఖ కు.. ఢిల్లీ హైకమాండ్ నుంచి పిలుపు రావడం, ఆమె హస్తినకు బయల్దేరడం ఇప్పుడు పార్టీ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి వచ్చిన పిలుపు నేపథ్యంలోనే ఆమె హస్తినకు వెళ్లినట్లు సమాచారం. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కొండా సురేఖ భేటీ కానున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అపాయింట్‌మెంట్ కోసం కూడా కొండా సురేఖ ప్రయత్నించినట్లు సమాచారం. **మిగతా 2లో...**



నేడు ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు

మొదటిపేజీ తరువాయి

పోలవరం ఎడమ కాల్వ నిర్మాణంలో భాగంగా వివిధ నదీ ప్రవాహాల వద్ద సైఫన్లు.. అక్విడెక్టుల నిర్మాణం జరిగింది. కొన్ని చోట్ల నదీ ప్రవాహానికి ఎగువన..ఇంకొన్ని చోట్ల ప్రవాహానికి దిగువ నుంచి పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నిర్మాణం చేపట్టారు.ఏలేరు నది బెడ్ లెవల్ కు దిగువన గోదావరి జలాలను తరలించేందుకు సైఫన్ నిర్మాణం చేపట్టిన కూటమి ప్రభుత్వం, పంపా నది ఎగువ నుంచి అక్విడక్ట్ నిర్మించి పోలవరం ఎడమ కాల్వ ద్వారా గోదావరి జలాలకు మార్గంను సుగమం చేసారు ఇంజనీర్లు.

పంపా నదిపై అక్విడెక్ట్ నిర్మాణానికి 30 మీటర్ల లోతు వరకు 312 పైల్స్‌తో పునాదుల వేసి అక్విడెక్ట్ నిర్మాణం చేపట్టారు. 10,634 క్యూసెక్కుల నీటి ప్రవాహ సామర్థ్యాన్ని తట్టుకునేలా తాండవ నదిపై 6 వెంట్లతో 447 మీటర్ల పొడవున అక్విడక్టు నిర్మాణంతోపాటు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తాళ్లపాలెం భూ వివాదాన్ని పరిష్కరించి మొత్తంగా 472 కుటుంబాలకు పునరావాసం జరిగింది.

ప్రస్తుతం ఎడమ కాల్వ ద్వారా విడుదల చేస్తున్న గోదావరి జలాలతో అనకాపల్లి జిల్లాలో 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం చేకూరనుంది.

ఢిల్లీకి చేరిన కొండా పంచాయితీ

దీంతో కొండా సురేఖ విషయంలో హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోందనే చర్చ జోరందుకుంది. గత కొంతకాలంగా మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మితలకు సంబంధించిన వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టించిన విషయం తెలిసిందే. ఇటీవలే గీసుకొండలో సీఎం రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలపై పార్టీ నేతల్లో అసంతృప్తి వ్యక్తం కావడంతో పాటు.. పార్టీ క్రమశిక్షణ కమిటీ కూడా స్పందించింది. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అయితే తన కుమార్తె వ్యాఖ్యలకు, తనకు ఎలాంటి సంబంధం లేదని.. అవి ఆమె వ్యక్తిగత వ్యాఖ్యలు అంటూ.. మంత్రి కొండా సురేఖ.. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవికి తన వివరణ అందించారు. ఆ తర్వాత కొండా సురేఖతో పాటు వనపర్తి వ్యవహారానికి సంబంధించి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై రూపొందించిన నివేదికను టీపీసీసీ అధిష్ఠానానికి పంపినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల మధ్య ప్రస్తుతం కొండా సురేఖ ఢిల్లీ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. హైకమాండ్ పెద్దలతో జరిగే సమావేశంలో తనపై వచ్చిన ఆరోపణలు, కుమార్తె వ్యాఖ్యల వ్యవహారం, పార్టీ అంతర్గత పరిణామాలపై కొండా సురేఖ వివరణ ఇచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. అయితే ఆమెపై ఎలాంటి చర్య తీసుకుంటారనే అంశంపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.కొండా సురేఖ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ వర్గాల్లో ప్రధానంగా రెండు రకాల చర్చలు వినిపిస్తున్నాయి. పార్టీ అధిష్ఠానం ఆమెకు కేవలం వివరణ కోరడంతో వ్యవహారాన్ని ముగిస్తుందా లేకపోతే.. పార్టీ క్రమశిక్షణకు సంబంధించిన అంశంగా పరిగణించి ఏదైనా చర్య తీసుకుంటుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవేళ హైకమాండ్ నుంచి కఠిన నిర్ణయం వచ్చే పరిస్థితి ఉంటే మంత్రి పదవికి సురేఖ రాజీనామా చేసే అవకాశముందనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. మరోవైపు.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లిన కొద్దిసేపటికే మంత్రి కొండా సురేఖ కూడా హస్తినకు చేరుకోవడంతో కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాలపై చర్చలు జరుగుతున్నాయనే ప్రచారం ఊపందుకుంది. అయితే కేబినెట్‌లో ఖాళీగా ఉన్న స్థానాల భర్తీ అంశం కూడా ఈ ఢిల్లీ పర్యటనలతో మరోసారి తెరపైకి వచ్చింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో పార్టీ పెద్దలను కలుస్తుండటంతో కేబినెట్ విస్తరణపై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. కొత్త మంత్రుల ఎంపిక, ఖాళీ స్థానాల భర్తీ, పార్టీకి సంబంధించిన ఇతర అంశాలపై హైకమాండ్‌తో చర్చలు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ కావడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

ఎపిలో సర్ గడువు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి

ఓటర్ల జాబితాలో పేర్లు, వివరాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నా, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో లేకపోయినా ఈ గడువులోగా ÷-లకెయిమ్‌లు, అభ్యంతరాలు దాఖలు చేయవచ్చని అధికారులు తెలిపారు. అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరించేందుకు అక్టోబర్ 5వ తేదీ వరకు గడువు ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను విడుదల చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. దీంతో రాష్ట్రంలోని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి ఈ తేదీలు మారాయి. సవరించిన ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను వెంటనే రాష్ట్ర గెజిట్‌లో ప్రచురించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. అలాగే షెడ్యూల్‌లో చేసిన మార్పులపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి సూచించింది.ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. పేరులో తప్పులు, చిరునామా మార్పులు లేదా ఇతర వివరాల్లో సమస్యలు ఉంటే నిర్దిష్ట గడువులోగా ÷-లకెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించి సవరించుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు.

రాజకీయాల్లో మార్పు కోసమే

మొదటిపేజీ తరువాయి

నినాదంతో ఈ విభాగం పనిచేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో బుధవారం జరగనున్న ప్రధాన కార్యక్రమ ఏర్పాట్లను ఆయన నేడు పరిశీలించి, మీడియాతో మాట్లాడారు.

పవన్ కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని పార్టీ శ్రేణులకు ఇదొక పండుగ రోజు అని మనోహర్ అభివర్ణించారు. పిఠాపురం వేదికగా యువజన విభాగానికి సంబంధించిన ప్రత్యేక లోగో, గీతం, ఆడియో విజువల్‌ను ఆవిష్కరిస్తామని వెల్లడించారు. ఈ ప్రధాన కార్యక్రమంతో పాటు రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లోనూ యువజన విభాగం ఆవిష్కరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. పోలీసుల అనుమతితో బైక్ ర్యాలీలు చేపడతారని, పిఠాపురంలో జరిగే కార్యక్రమాన్ని అన్ని నియోజకవర్గాల్లో ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తారని వివరించారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పార్టీ శ్రేణులకు ప్రత్యేక సందేశం ఇస్తారని భావించినప్పటికీ, అది సాధ్యపడకపోవచ్చని మనోహర్ స్పష్టం చేశారు. "ప్రస్తుతం పవన్ కల్యాణ్ గారు కేరళలో చికిత్స పొందుతున్నారు. అక్కడి సాంకేతిక సమస్యల కారణంగా రేపటి కార్యక్రమంలో ఆయన సందేశం ఉండకపోవచ్చు" అని ఆయన పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు, మహిళలకు జనసేన ప్రాధాన్యం ఇస్తుందని నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు. పవన్ కల్యాణ్ ఆశయ సాధనలో యువత ముందుండి, పార్టీ సంస్థాగత నిర్మాణంలోనూ కీలక భాగస్వాములు అవుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కల్యాణం శివ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు

మొదటిపేజీ తరువాయి

దేశ ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8? వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా

రెడ్‌క్రాస్‌లో విశిష్ట సేవలకు జిల్లా కలెక్టర్ రాజకుమారికి

గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం

బ్లడ్ స్టోరేజ్ యూనిట్, జన ఔషధి కేంద్రం, 'మీ ఇంటికి మీ డాక్టర్' వంటి సేవలకు గుర్తింపు





నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్).

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు విశిష్ట సేవలు అందించినందుకు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన రెడ్‌క్రాస్ బంగారు పతకం, ప్రశంసా పత్రం లభించింది. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం)లో 2024-25 సంవత్సరానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రెడ్‌క్రాస్ ద్వారా విశిష్ట సేవలు అందించిన కలెక్టర్లను గవర్నర్ సత్కరించారు. నంద్యాల జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ఏర్పాటు, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం ప్రారంభం, 'మీ ఇంటికి మీ డాక్టర్' కార్యక్రమం అమలు తదితర ప్రజోపయోగ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు కలెక్టర్ రాజకుమారికి ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా కొత్తగా ఏర్పడిన సమయంలో రెడ్‌క్రాస్ సొసైటీకి సొంత భవనం, బ్లడ్ స్టోరేజ్ యూనిట్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని పరిస్థితి నుంచి ప్రస్తుతం ప్రజలకు అనేక సేవలు అందించే స్థాయికి తీసుకురావడం జరిగిందన్నారు. వాటర్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన పాత జపాన్ ప్రాజెక్టు భవనాన్ని రెడ్‌క్రాస్ సొసైటీకి కేటాయించి, అవసరమైన ఆధునీకరణ పనులు చేపట్టి సొంత భవనంగా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా ఫ్రీజర్లు, ఏసీలు, ల్యాబ్ టెక్నీషియన్ తదితర సదుపాయాలతో బ్లడ్ స్టోరేజ్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. యువత, మహిళల్లో రక్తదానంపై విస్తృత అవగాహన కల్పించి, ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసేలా ప్రజలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్‌క్రాస్ భవనానికి విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు ఎన్ ఈ డి సి ఏ పి మార్గదర్శకత్వంలో పూర్తిస్థాయి సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా జిజిహెచ్ ఆవరణలో స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తల సహకారంతో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్‌లో డోన్, శ్రీశైలం ప్రాంతాలతో పాటు ఎన్ హెచ్-40, ఎన్.హెచ్-340జ జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ బ్లడ్ స్టోరేజ్ యూనిట్లు, జన ఔషధి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ వై.డి. రామారావు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ, సీఈఓ అశ్విని కుమార్ ఫరీదా (రిటైర్డ్ ఐఏఎస్), రాష్ట్ర వైస్ చైర్మన్ పి.ఆర్.సి. రాజు, నంద్యాల జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఉస్మాన్ భాషతో పాటు రెడ్‌క్రాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లతో ఆర్థిక భరోసా

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేశానని, అప్పటి నుంచి ప్రజా చైతన్యం, ప్రజా భాగస్వామ్యమే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు పెన్షన్ల రూపంలో రూ.73,507 కోట్లు అందించామని, గత రెండేళ్లలో సంక్షేమ పథకాల కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని వివరించారు.

మహిళా సాధికారత నుంచి సామాజిక న్యాయం వరకు

మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చంద్రబాబు అన్నారు. పొదుపు ఉద్యమానికి శ్రీకారం చుట్టిన డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా నిలబెట్టామని, ఇప్పుడు 'దీపం-2.0' పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్నామని చెప్పారు. గత ఏడాది లక్ష మంది డ్వాక్రా మహిళలు ఎంఎస్ఎంఈలుగా ఎదిగారని, ఈ లక్ష్యాన్ని మరింత పెంచుతామని, వారు తయారు చేసే ఉత్పత్తులకు 'స్వయం' బ్రాండ్‌తో మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే 'స్త్రీశక్తి' కార్యక్రమం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి వారిపై ఆర్థిక భారం తగ్గించామని అన్నారు.

సంక్షేమం అంటే కేవలం డబ్బులు పంచడం కాదని, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలోకి తీసుకురావడమేనని సీఎం పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లో ఇంకా ఉన్న వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా వడ్డెర్లకు మైనింగ్‌లో, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో



రిజర్వేషన్లు కల్పించామని, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణను అమలు చేసి సామాజిక న్యాయం చేశామని గుర్తుచేశారు.

అభివృద్ధి, సాంకేతికతతో నవశకం

నదుల అనుసంధానంతో రాష్ట్రంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరవు నేలకు కృష్ణా జలాలు అందించామని, శ్రీశైలం నుంచి మార్కాపురం వరకు నీళ్లు పారించడం తన జీవితంలో ఎనలేని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రేపు గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించబోతున్నామని, గోదావరి నీటిని అనకాపల్లి, విశాఖ మీదుగా వంశధార వరకు తీసుకెళ్తామని ప్రకటించారు.

గత పాలకులు పరిశ్రమలను తరిమేసి యువత భవిష్యత్తును అంధకారం చేశారని విమర్శించారు.

తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోందని, విద్యుత్ సంస్థలను సమర్థంగా నిర్వహిస్తూ 'ట్రూ డౌన్' ద్వారా ఛార్జీల భారాన్ని తగ్గించామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.1.5కే అందిస్తున్నామని, ప్రపంచ మార్కెట్లో ఏపీ ఆక్వా ఉత్పత్తులను అగ్రస్థానంలో నిలుపుతామని అన్నారు. ప్రజా పాలనలో సాంకేతికతను విరివిగా ఉపయోగిస్తామని, ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, 1.60 కోట్ల కుటుంబాలకు ఆన్‌లైన్‌లోనే ప్రభుత్వ సేవలు అందించే వ్యవస్థను రూపొందిస్తామని వెల్లడించారు. నర్సాపురం అభివృద్ధికి ఆక్వా కల్చర్ యూనివర్సిటీ, డంప్ యార్డు, డెల్టా ఆధునికీకరణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

ఏకగ్రీవాలు వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనం

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏ కూటమిదే విజయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే 'గొడ్డలి పార్టీ' స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఏకగ్రీవాలను వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనమని, గతంలో ప్రభుత్వాలే ఏకగ్రీవాలను ప్రోత్సహించాయని గుర్తుచేశారు. ఆయారాం-గయారాంలను అరికట్టేందుకు మేయర్, చైర్మన్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో పెట్టామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లను కూడా తగ్గించి ఆ వర్గాలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే సెప్టెంబరుకు 100 శాతం అక్షరాస్యత

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా విద్యావ్యవస్థలో చేపడుతున్న సంస్కరణలు, కార్యక్రమాల పురోగతిని ఆయన సమీక్షించారు.ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... 2024 నాటికి రాష్ట్ర అక్షరాస్యత శాతం కేవలం 72.6 శాతంతో దేశంలోనే అట్టడుగున ఉందని, అయితే గత ఏడాదిగా కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో కేవలం ఒక్క ఏడాదిలోనే 25 లక్షల మంది నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మారారని తెలిపారు. ఈ కృషిని కేంద్ర ప్రభుత్వం కూడా అభినందించిందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన వయోజన విద్య పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర అక్షరాస్యత శాతం 10 శాతం పెరిగి 82.1 శాతానికి చేరుకుందని, ఇదే స్ఫూర్తితో 2027 సెప్టెంబర్ నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని కోరారు. ఇందుకు అనుగుణంగా 2027 మార్చి నాటికి మరో 25 లక్షల మందిని, ఆపై సెప్టెంబర్ నాటికి మిగిలిన 27 లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు అధికారులు వివరించారు. 11 ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ బృహత్ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి, ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు.

బడిబయట పిల్లలందరినీ బడిలో చేర్పించాలి

పాఠశాల విద్యపై సమీక్షిస్తూ, రాష్ట్రంలో బడిబయట ఉన్న 1,64,821 మంది పిల్లలను గుర్తించి, వారందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఈ ఏడాది ఇప్పటికే 33 వేల మందిని పాఠశాలల్లో చేర్పించామని, మిగిలిన వారి వివరాలను 'లీప్' యాప్ ద్వారా ప్రధానోపాధ్యాయులకు పంపామని పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. పిల్లలను బడికి పంపేలా తల్లిదండ్రులను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల హాజరు శాతం 98.97 శాతంగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, విద్యార్థుల హాజరు శాతాన్ని కూడా పెంచాలని సూచించారు. వరుసగా మూడు రోజులు బడికి రాని విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, ఈ బాధ్యతను పాఠశాల యాజమాన్య కమిటీలకు అప్పగించాలని స్పష్టం చేశారు.

ఈ ఏడాది ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో మంచి ఉత్తీర్ణత సాధించామని, గత ఏడాదితో పోలిస్తే సుమారు 10 వేల అడ్మిషన్లు పెరిగాయని ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం 'సంకల్ప్ అకడమిక్ సపోర్ట్ ప్రోగ్రామ్' కింద ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేశామన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఈ ఏడాది ఇంటర్ విద్యార్థులకు రూ.1051 కోట్లు అందించామని, మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా త్వరలో అందిస్తామని చెప్పారు. ఇంటర్ విద్యార్థులకు సంబంధించి నూరుశాతం అపార్ (ూూూూ=) ఐడీ ఇంటిగ్రేషన్ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

మధ్యాహ్న భోజనం పథకం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నాణ్యతపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు 'లీప్' యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ అందించాలని కోరారు. అలాగే, విద్యార్థుల్లో ఒత్తిడి లేని అభ్యసన వాతావరణాన్ని కల్పించడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయులకు ఏఐ టూల్స్‌పై శిక్షణ ఇచ్చేందుకు 'ఏఐ సమర్థ్' కార్యక్రమం చేపడుతున్నామని, ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 192 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తామని అధికారులు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహణ, పదో తరగతి విద్యార్థుల కోసం 'మిషన్ మార్చి-2026'పై కూడా సమావేశంలో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా 125 కేంద్రాల్లో ఆటిజం సెంటర్లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి శ్యామలరావు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, పాఠశాల విద్య మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యలకు సత్వర పరిష్కారం

ఆర్ఓఆర్, రీసర్వే దరఖాస్తుల పరిష్కారానికి కృషి
రూరల్ తహసీల్దార్ ఉదయ్ భాస్కర్



అనంతపురం రూరల్, సెప్టెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):
భూ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించడంతో లబ్ది చేకూరుతుందని అనంతపురం రూరల్ తహసీల్దార్ ఉదయ్ భాస్కర్ తెలిపారు. ఆర్ఓఆర్, సర్వే, రీసర్వే, ఇంటి స్థలాలు, భూ హద్దులు తదితర సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత మేరకు పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు.
ఆగస్టు నెలలో ఆర్ఓఆర్‌కు సంబంధించిన మొత్తం 87 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వీటిలో ఏడు సర్వే దరఖాస్తులు ఉండగా, ఇతర సమస్యలకు సంబంధించి వచ్చిన వాటిలో 21 దరఖాస్తులను పరిష్కరించామని చెప్పారు. మరో 14 దరఖాస్తులను తిరస్కరించినట్లు వివరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.సోములదొడ్డి గ్రామానికి చెందిన కృష్ణమూర్తి, ప్రతాపరెడ్డి భూ సమస్యలను రీసర్వే ద్వారా పరిష్కరించినట్లు తహసీల్దార్ తెలిపారు. రహదారి సమస్యకు సంబంధించి భూమిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు.
ఉప్పరపల్లి ప్రాంతంలో ఇంటి స్థలానికి సంబంధించిన సమస్యను పరిష్కరించి, కబ్జా నుంచి స్థలాన్ని విడిపించినట్లు తెలిపారు. స్థలానికి హద్దులను నిర్ధారించి సంబంధిత వారికి అప్పగించేలా చర్యలు చేపట్టామన్నారు. ఓబన్నకు సంబంధించి ఎన్ఓసీ జారీ కాగా, వెబ్‌ల్యాండ్‌లో డి.పట్టా నమోదుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఆర్డీఓ ఆదేశాల మేరకు వీరనారాయణకు సంబంధించిన రికార్డుల్లో మార్పులు చేసినట్లు వివరించారు.
ఇటుకలపల్లి గ్రామానికి చెందిన మాధవ్ రాయల్ ఇంటి స్థలం కుంచించుకుపోయిందని ఫిర్యాదు చేయగా, అధికారులు సర్వే నిర్వహించి 10 సెంట్ల స్థలాన్ని గుర్తించి అప్పగించినట్లు తహసీల్దార్ తెలిపారు. బెంగళూరు నుంచి వచ్చి ఆయన సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు.రీసర్వేలో ఒక కేటగిరీలో ఉండాల్సిన భూమి మరో కేటగిరీలో నమోదైన సందర్భాల్లోనూ పరిశీలన జరిపి తప్పులను సరిచేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. తాటిచెర్లలో భూ సమస్యపై స్పందన కార్యక్రమంలో పలుమార్లు అర్జీలు వచ్చిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఉదయ్ భాస్కర్ వెల్లడించారు.
ప్రజలు భూ సమస్యలకు సంబంధించి ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కారం చూపుతామని తహసీల్దార్ స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే, కలెక్టర్ ల ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కృష్ణరావుపేట- మిట్టకందాల రోడ్డు తనిఖీ



పాములపాడు సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్:-
పాములపాడు లో జరిగిన ప్రత్యేక పిజిఆర్ఎస్ లో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా లకు కృష్ణరావుపేట టు మిట్టకందాల తారు రోడ్డు వెంట కల్వర్టులు నిర్మించాలని వినతి పత్రం సమర్పిస్తే స్పందించిన పంచాయితీ రాజ్ శాఖ అధికారులు ఈరోజు ఈరోజు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కృష్ణరావుపేట నుండి మిట్టకందాల వరకు తారు రోడ్డు అప్పటి వైయస్సార్సీపి ప్రభుత్వంలో వేయడం జరిగింది. అయితే కాంట్రాక్టర్ వైసిపి ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని రోడ్డు వెంట కల్వర్టులు నిర్మించకుండా ఉన్నందున మిట్టకందాల పోలిమేరలోని ఎస్సీల పంట పొలాలు వర్షాకాలంలో నీట మునిగి నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. పంచాయతీరాజ్ అధికారులు కాంట్రాక్టర్ ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేశారన్నారు ఇంకా సంవత్సరం మెయింటినెన్స్ ఉన్న ఇంతవరకు రోడ్డు ప్యాచింగులు వెయ్యలేదని వెంటనే రోడ్డుకు పాచింగులు రోడ్డు వెంట కల్వర్టులు నిర్మించి ఎస్సీ రైతుల పొలాలు నీట మునగకుండా చూడాలని మండి పడ్డారు. కల్వర్టులు నిర్మించనందుకు పొలాల్లోని నీరంతా మిట్టకందాల గ్రామంలోని, ఎస్సి బీసీ ఎస్టీ కాలనీలు మునిగి పోయి స్కూల్ దగ్గర పిల్లలు కూడా దాటలేని పరిస్థితి ఉందని వెంటనే కల్వర్టులు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే అప్పటి వైఎస్ఆర్సిపి కాంట్రాక్టర్, పంచాయతీరాజ్ అధికారులపై లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ ల దృష్టి తీసుకెళ్తానని ఆయన హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో సులోచన, రైతులు బుడ్డన్న, డీలర్ వెంకటేశ్వర్లు, రామకృష్ణ, అబ్రహాము, యువరాజు, తదితరులు పాల్గొన్నారు.



ఆళ్లగడ్డలో హత్య కలకలం

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 1 క్రైమ్ రిపబ్లిక్ న్యూస్
ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో గల పాల సాగరం సమీపంలో వ్యక్తి దారుణ హత్యకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే ఆళ్లగడ్డ పట్టణంలోని మంగళ కాలనీకి చెందిన ఆంజనేయులు దారుణ హత్యకు గురయ్యారు. పాల సాగరం సమీపంలోని ఘని గుంతల వద్ద మృతదేహం ఉన్నట్లు పోలీసులకు 112 ద్వారా సమాచారం రావడంతో ఆళ్లగడ్డ పట్టణ సీఐ నాగరాజారావు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్మీ లో లెఫ్టినెంట్ గా రిటైర్ ఐన నరసింహులుకు మిత్రుల సన్మానం



ఆళ్లగడ్డ సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్
ఆర్మీ లో హానరరీ లెఫ్టినెంట్ గా పని చేసి పదవీ విరమణ చేసి ఆళ్లగడ్డ కు తిరిగి వచ్చిన తమ చిన్ననాటి మిత్రుడు మంగలి లక్ష్మి నరసింహులు కు మిత్రులు ఘన సన్మానం చేశారు.
తమ తో పాటు పదవ తరగతి వరకు చదివి 28 సంవత్సరాల పాటు ఆర్మీ లో సేవలందించి వచ్చిన తమ మిత్రుడికి ఆళ్లగడ్డ లోని మిత్రులందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కమాల్ బాషా, మౌలాలి, కేతపల్లి సురేష్, సతీస్ గుప్తా, వేణుగోపాల్,వి సురేష్, మస్తాన్, డి సురేష్, వెంకటేశ్వర్లు, మాబు మియ్య, నాగ రాజు, వాసు, చక్రధారి, పుల్లయ్య లాల్ ఖాదర్ మొదలగువారు పాల్గొన్నారు.

తూకం దగ్గరే తనిఖీ చేసుకోవాలి

రేషన్ సరుకుల పంపిణీలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -అర్బన్ తహసీల్దార్ రాజా



అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):
పౌర సరఫరాల ద్వారా పంపిణీ చేసే రేషన్ సరుకుల తూకంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ తహసీల్దార్ రాజా సూచించారు. రేషన్ సరుకులు తీసుకునే సమయంలోనే తూకాన్ని తప్పనిసరిగా పరిశీలించు కోవాలని తెలిపారు. ఎక్కడ సరుకులు పంపిణీ చేస్తున్నారో అక్కడే తూకం సక్రమంగా ఉందో లేదో తనిఖీ చేసుకోవాలని, గోడౌన్ నుంచి సరుకులు తీసుకునే సమయంలోనూ తూకాన్ని పరిశీలించుకోవాలని సూచించారు.అర్హత ఉన్న ప్రజలు ఇంటి స్థలం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పీజీఆర్ఎస్ ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు. ఇందుకోసం ఆధార్ కార్డుతో సమీపంలోని సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసిన అనంతరం ప్రత్యేక ఐడీ నంబర్ వస్తుందని, దాని ద్వారా దరఖాస్తు పరిస్థితిని తెలుసుకోవచ్చని వివరించారు.సంబంధిత ప్రక్రియపై అవగాహన లేకపోవడంతో కొంతమంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తహసీల్దార్ తెలిపారు. ప్రజలు ఆధార్, రేషన్ కార్డు వంటి అవసరమైన పత్రాలను తీసుకుని సచివాలయాన్ని సంప్రదిస్తే తమ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఆళ్లగడ్డ చలమయ్య వీధిలో పెన్షన్ పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్
రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ 1వ తేదీ వచ్చిందంటే పెన్షన్ వస్తుందనే భరోసా కూటమి ప్రభుత్వం కలిగించిందని అలాగే గవర్నమెంట్ ఎంప్లాయిస్ కి జీతాలు కూడా 1 వ తారీకునే వస్తున్నాయని, గత ప్రభుత్వంలో లాగా ఎక్కడ కూడా ఎవరిని ఇబ్బంది పెట్టలేదని,కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 4000 పెన్షన్ పెంచి గెలిచిన మొదటి నెల నుండే పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.
ఈరోజు వైసీపీ నాయకులు రైతుల కోసం ధర్నాలు చేస్తున్నామంటూ, కండువాలు కప్పుకొని బయటకు వచ్చి ధర్నాలకు దిగుతున్నారని వీరు కేవలం పబ్లిసిటీ కోసమే ఈరోజు బయటకు వచ్చి మాట్లాడుతున్నారని , గత వైసీపీ ప్రభుత్వంలో ఇదే శిల్పా వెంచర్ ఆళ్లగడ్డలో, నంద్యాలలో, కడప, అనంతపురంలో వేసి,ఎంతో మంది రైతులను



ఇబ్బంది పెట్టారు అప్పుడెందుకు మీకు రైతులు గుర్తుకు రాలేదు, ఆరోజు వైసీపీ నాయకులు కమిషన్ల కోసం కక్కుర్తి పడి,మాట్లాడకుండా ఎందుకు ఉన్నారు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రశ్నించారు.
ఈరోజు శ్రీశైలం వెళ్లి డ్యామ్ చుట్టూ ముడత అంటున్నారు వైసీపీ నాయకులు, అక్కడ ఎవరికైనా ఏమైనా జరిగితే ఎవరిది బాధ్యత అని ప్రశ్నించారు, మీరు నీళ్ల కావాలిఅంటే సంబంధిత మంత్రుల ఇల్లు ముట్టడి చేయండి, మా మీూా ల ఇళ్ళు ముట్టడి చేయండి, అంతే కానీ, అనవసరంగా రైతులందరినీ తీసుకొని శ్రీశైలం వెళ్తే ఏమి వస్తుందని ప్రశ్నించారు.రైతులందరికీ మేముఒకటేచెబుతున్నాము, వైసీపీ నాయకులు కేవలం వారి పబ్లిసిటీ కోసమే మిమ్మల్ని వాడుకుంటున్నారని, రైతులందరూ అర్థం చేసుకోవాలి అని, మన నంద్యాల జిల్లా రైతులందరికీ కోసం నేను కచ్చితంగా పోరాడుతానని, గతంలో కూడా నీళ్ళు రావు అన్నారని.కానీ ఏప్రిల్ లాస్ట్ వరకు నీరు విడుదల చేపించడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.ఇలాగే శిల్పా రవి మళ్ళీ రైతులందరినీ తీసుకొని ధర్నాలో దిగితే శిల్పా వెంచర్ ద్వారా నష్టపోయిన వారందరిని తీసుకొని మీ ఇంటి ముందర ధర్నాకు కూర్చోబెడతానని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

ఉద్యోగుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని నిరసన

నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపిన రెవిన్యూ ఉద్యోగులు



ఆళ్లగడ్డ సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్
ఏపీ జెవిసి ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలోని రెవిన్యూ ఉద్యోగస్తులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలిపారు ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ నర్సిరెడ్డి మాట్లాడుతూ ఏపీ జేవీసీ ఆదేశాల మేరకు భోజనం విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపామని.ఉద్యోగులకు బకాయిలు ఉన్న పి ఆర్ సి ఐదు డిఏలు విడుదల చేయాలని.సరెండర్ లీవులు మంజూరు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ సహాయకులు విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ స్వప్న, ఏ ఎస్ ఓ లక్ష్మి, విఆర్వోలు రాజగోపాల్ రెడ్డి, తులసి,వెంకటరమణ, పరమేశ్వర్ రెడ్డి, రామకృష్ణ, కిషోర్, నాయబ్ రసూల్, హుస్సేన్,గుమ్మన్న,సునీల్, ఆంజనేయులు పాల్గొన్నారు.

కోట కందుకూరు గ్రామంలో పెన్షన్ పంపిణీ చేసిన ఎం పి డి ఓ నూర్జహాన్





ఆళ్లగడ్డ సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్ ఆళ్లగడ్డ మండల అభివృద్ధి అధికారి నూర్జహాన్ ఈరోజుఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామం నందు పెన్షన్ పంపిణీ చేయడమైనది.అనంతరం ఏపీ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను తనిఖీ చేసి డొక్కా సీతమ్మాశ్రీతీఖి ఐడెంటిసిటీ ప్లాంటేషన్ కూడా తనిఖీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కోట కందుకూరు గ్రామ పంచాయతీ సిబ్బంది,ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఎడీ+=ూవీ+ సిబ్బంది, ఈ సీ ఎఫ్ ఏ హాజరైనారు.

రైతుల సమస్యల పరిష్కారానికి నర్సాపూర్‌లో బీజేపీ భారీ ధర్నా

22ఏ నిషేధిత జాబితా నుంచి రైతుల భూములను తొలగించాలని డిమాండ్



నర్సాపూర్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)
నర్సాపూర్ రైతుల సమస్యల పరిష్కారం కోసం, 22ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న రైతుల భూములను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణ కేంద్రంలో బుధవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ రాజేందర్ తెలిపారు.సెప్టెంబర్ 2న ఉదయం 10 గంటలకు నర్సాపూర్ బస్టాండ్ ఎదురుగా ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. అలాగే బీజేపీ రాష్ట్ర స్థాయి నాయకులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు, వివిధ మోర్చాల బాధ్యులు, మండల, పట్టణ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు రాజేందర్, మండల అధ్యక్షుడు రాకేష్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మహిపాల్, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట్‌సింగూర్ వయా గొంగ్లూర్ బస్సు ఏర్పాటు చేయాలి

కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చిన గొంగ్లూర్ గ్రామస్థులు



ఆందోల్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)
గొంగ్లూర్ నుంచి జోగిపేట్‌కు నేరుగా వెళ్లేందుకు తగిన బస్సు సౌకర్యం లేకపోవడంతో కళాశాల విద్యార్థులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు కలెక్టర్‌కు వివరించారు. జోగిపేట్ నుంచి సింగూర్‌కు గొంగ్లూర్ మీదుగా బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని కోరారు.
గ్రామస్థుల విజ్ఞప్తిపై స్పందించిన కలెక్టర్, ఉమ్మడి మెదక్ డీఎంను కలవాలని సూచించారు. దీంతో గ్రామస్థులు డీఎంను కలవగా, ఆయన వెంటనే సంగారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఫోన్ చేసి సమస్యను త్వరగా పరిష్కరించాలని సూచించారు.అనంతరం గ్రామస్థులు సంగారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ డి. సుధాకర్ రావును కలిసి తమ సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన డిపో మేనేజర్ అతి త్వరలో గొంగ్లూర్ గ్రామానికి జోగిపేట్ నుంచి బస్సు సర్వీసు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్లె కిష్టయ్య, పుట్టి కిష్టయ్య, ఆలూరి బ్రహ్మానంద రెడ్డి, పట్లోళ్ల కమాల్ రెడ్డి, గౌండ్ల రమేష్ గౌడ్, పల్లె చంద్ర కిరణ్, రాంసాని శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ





ఆళ్లగడ్డ సెప్టెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్ సీఎం సహాయక నిధి కింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుమంజూరు చేశారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు.
ఆళ్లగడ్డ తాలూకాకు సంబందించి 46 మంది బాధిత కుటుంబాలకు, 46,34, 226 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తన నివాసంలో ఈ రోజు పంపిణి చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు సీఎం నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

జాబ్ క్యాలెండర్ విడుదలచేసి ఆదుకోండి

విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక డిమాండ్ -నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి





అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):
జాబ్ క్యాలెండర్‌లో పోస్టుల సంఖ్యను పెంచి నిరుద్యోగులకు న్యాయం చేసి ఆదుకోవాలని విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురం ఆర్ట్స్ కళాశాల నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.


వేలాది మంది నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోంది

ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు టీపీ రామన్న మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ పోస్టులను కేవలం 1,600కే పరిమితం చేయకుండా 11,600 పోస్టులతో భారీ పోలీస్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీస్ శాఖలో పెద్ద సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వడం, ఉద్యోగ వయోపరిమితిని పెంచకపోవడం వల్ల వేలాది మంది నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-2, ఉపాధ్యాయ, లైబ్రరీ తదితర పోస్టులను కూడా జాబ్ క్యాలెండర్‌లో చేర్చాలని కోరారు. కేవలం 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే లక్షలాది మంది నిరుద్యోగులకు సరిపోదని, కనీసం 50 వేల పోస్టులతో నూతన జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను గుర్తించి, సాధ్యమైనంత ఎక్కువ పోస్టులను ఒకేసారి జాబ్ క్యాలెండర్‌లో చేర్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ మేరకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఆర్ఓ మాలోలాకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వీరకుమార్ యాదవ్, నాగభూషణరెడ్డి, పులిరాజు, వేమన, వేణు, రాజన్న, లక్ష్మీపతి నాయక్, రాజుతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

టీడీపీ ధర్మవరం ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ -సర్వజనాసుపత్రికి పరిటాల ట్రస్ట్ స్ట్రెచర్లు వితరణ

ఏ కష్టం వచ్చినా సహాయం చేసేందుకు ముందుంటా శ్రీరామ్





అనంతపురం సంక్షేమం, సెప్టెంబరు 01,(రిపబ్లిక్ న్యూస్):రోగులకు మెరుగైన సేవలు అందించాలని టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు.అనంతపురం జిల్లా కేంద్రంలోని సర్వజనాసుపత్రికి పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్ట్రెచర్లను అందజేశారు. మంగళవారం సాయంత్రం పరిటాల శ్రీరామ్ స్వయంగా ఆసుపత్రికి చేరుకుని సూపరింటెండెంట్, వైద్యాధికారులకు స్ట్రెచర్లను అందించారు.ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని సర్వజనాసుపత్రికి రోగుల తాకిడి అధికంగా ఉంటుందని తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న వారు, వివిధ ప్రమాదాల్లో గాయపడిన వారు చికిత్స కోసం ఆసుపత్రికి వస్తుంటారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆసుపత్రికి అవసరమైన సదుపాయాల కల్పనకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

ట్రస్ట్ ద్వారా స్ట్రెచర్లు అందించిన అసోసియేషన్ నరేంద్ర

ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకుడు నరేంద్ర ముందుకు వచ్చి పరిటాల ట్రస్ట్ ద్వారా స్ట్రెచర్లు అందించేందుకు సహకరించారని శ్రీరామ్ తెలిపారు. రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గతంలో ఉచిత వివాహాలు, రక్తదాన శిబిరాలు తదితర అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు గుర్తుచేశారు. ప్రజలకు ఎక్కడ ఏ కష్టం వచ్చినా పరిటాల ట్రస్ట్ ద్వారా సహాయం చేసేందుకు ఎప్పుడూ ముందుంటామని శ్రీరామ్ స్పష్టం చేశారు.

ఇసుక అక్రమ రవాణాపై నిరంతర నిఘా

బిల్లులు లేకుండా ఇసుక తరలింపుపై విచారణ చేసి,

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 1)



ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు నిరంతర నిఘా, పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి గనుల శాఖ అధికారులను ఆదేశించారు.నందవరం మండలంలోని గంగవరం, జోహరాపురం ఇసుక రీచ్‌లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్‌ల నుంచి బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తున్నారన్న ఆరోపణలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఇసుక రవాణా డిస్పాచ్‌ను ప్రత్యేకంగా ధృవీకరించాలని, రీచ్‌ల నుంచి రోజువారీగా జరుగుతున్న ఇసుక రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని గనుల శాఖ డీడీని కలెక్టర్ ఆదేశించారు.బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తున్నారన్న ఆరోపణలపై సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆదోని ఆర్డీఓ అరుణ దేవి, మైనింగ్ శాఖ డీడీ నాగిని, తహసీల్దార్ వాహబ్, ఎంపీడీఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ట

కులవివక్షను ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకోవాలి: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ క్రాంతి నాయుడు

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 1)

కులవివక్షకు వ్యతిరేకంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ జారీ చేసిన సర్క్యులర్, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, న్యాయవాది బోయ క్రాంతి నాయుడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హల్వ్దానీలో నిర్వహించిన ర్యాలీ జరిగిన ప్రదేశంలో బీజేపీ కార్యకర్తలు కులవివక్షతో కూడిన “శుద్ధీకరణ కార్యక్రమం” నిర్వహించినట్లు వచ్చిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.

ఈ ఘటనకు బాధ్యులైన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపైనే ఉత్తరాఖండ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం దురదృష్టకరమని



ఆయన అన్నారు. కులవివక్షకు వ్యతిరేకంగా గళమెత్తడం నేరం కాదని, కులవివక్షను ప్రోత్సహించడమే నేరమని స్పష్టం చేశారు.రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం వంటి విలువలను పరిరక్షించేందుకు ప్రశ్నించిన రాహుల్ గాంధీపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని క్రాంతి నాయుడు విమర్శించారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అధికార యంత్రాంగాన్ని రాజకీయ ప్రత్యర్థులపై ఉపయోగిస్తూ ప్రతీకార రాజకీయాలకు పాల్పడటం తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కులవివక్షతో కూడిన కార్యక్రమానికి బాధ్యులైన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఉపసంహరించుకోవాలని కోరారు.

సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, కులవివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని క్రాంతి నాయుడు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.సి. బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు ఎండ్లూరి లాజరస్, ఐఎన్‌టీయూసీ సిటీ అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు విజయ భాస్కర్ తదితరులు, మహిళలు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ముంగిటకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

సెప్టెంబర్‌లో 2,33,431 మందికి రూ.102.48 కోట్ల పెన్షన్ల పంపిణీ





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 1)అర్హులైన లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. సెప్టెంబర్ నెలలో జిల్లాలో మొత్తం 2,33,431 మంది లబ్ధిదారులకు రూ.102.48 కోట్ల మేర పెన్షన్లను అందజేస్తున్నట్లు వెల్లడించారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గోనెగండ్ల మండల కేంద్రంలోని లక్ష్మీపేటలో కలెక్టర్ స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. నవీన్, రాజేష్‌లకు వైకల్య పెన్షన్లు, ఈశ్వరయ్య, జానకమ్మ, చంద్రయ్య, నాగేష్‌లకు వృద్ధాప్య పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వారి కుటుంబ సభ్యులు ఎలా చూసుకుంటున్నారు, ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల పెన్షన్ నిర్దిష్ట సమయానికి అందుతోందా, పెన్షన్ అందించే సమయంలో ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా, పంపిణీ సిబ్బంది వ్యవహారశైలి ఎలా ఉందనే అంశాలపై ఆరా తీశారు.పెన్షన్ల పంపిణీలో ఎలాంటి జాప్యం లేకుండా తొలి రోజే 100 శాతం పెన్షన్లు లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ పీడీని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా ప్రయోజనాలు సకాలంలో చేరేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రావు, ఆదోని ఆర్డీఓ అరుణదేవి, ఎంపీడీఓ మణిమంజరి, ఇన్‌చార్జి తహసీల్దార్ రఘువీర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

చెడు అలవాట్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.. -మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 1)

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లు, మత్తు పదార్థాలు, ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో పయనించాలని ఆమె సూచించారు. కోడుమూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యా బోధన, విద్యార్థుల చదువు, వారి లక్ష్యాలు తదితర అంశాలపై విద్యార్థులతో ఆమె ముచ్చటించారు.

కళాశాల పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడాన్ని గుర్తించిన కలెక్టర్ సంబంధిత ప్రిన్సిపల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఆర్ఐఓను ఆదేశించారు. కళాశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్.. తల్లిదండ్రులను గౌరవిస్తూ, వారి సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని చెప్పారు. పిల్లలు ఉన్నత



స్థాయికి చేరుకుని ఉద్యోగాలు సాధించినప్పుడు తల్లిదండ్రులు పొందే ఆనందం ఎంతో గొప్పదని పేర్కొన్నారు.“మంచి క్యారెక్టర్, బాగా చదువుకోవడం అనే రెండు లక్షణాలు ఉంటే మిమ్మల్ని జీవితంలో ఎదగకుండా ఎవరూ ఆపలేరు” అని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలు అర్థమవుతున్నాయా, సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకుంటున్నారా అనే విషయాలను ఆమె విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 23 ఇంటర్మీడియట్ కళాశాలలకు అవసరమైన క్రీడా సామగ్రిని తక్షణమే అందించేలా చర్యలు చేపట్టాలని డీఎస్‌డీఓను ఆదేశించారు. వాలీబాల్, షటిల్, క్రికెట్ తదితర క్రీడలకు అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచాలని సూచించారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా

కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. భోజనం నాణ్యత, బియ్యం సరఫరా, చిక్కీ, పాలు, కూరలు తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం సంతృప్తికరంగా ఉందని విద్యార్థులు తెలిపారు.అయితే భోజనంలో పురుగులు ఉన్నాయనే ఫిర్యాదులపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవ పరిస్థితిని నివేదించాలని ఆర్ఐఓను కలెక్టర్ ఆదేశించారు. చిక్కీ, ఇతర ఆహార పదార్థాల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పప్పు, ఆలూ కర్రీ నీళ్లలా పలుచగా ఉండటంతోపాటు రుచిగా ఉండటం లేదని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అవసరమైన చోట వంట సిబ్బందిని మార్చి ప్రత్యామ్నాయ సిబ్బందిని ఏర్పాటు చేయాలని సమగ్ర శిక్ష అభియాన్ పీఓను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ పీఓ లోకరాజ్, ఆర్ఐఓ లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు డ్రస్సులు, నూనె, సబ్బుల పంపిణీ.

మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. నాగ అనసూయ





ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 01(రిపబ్లిక్ న్యూస్) కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంనన్నూరుగ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు డ్రస్సులు, నూనె, సబ్బులను పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. నాగ అనసూయ చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులకు ఈ సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, పరిశుభ్రత కార్యక్రమాల్లో వారి సేవలను గుర్తించి అవసరమైన సామగ్రిని అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగ్గా కొనసాగించాలని సూచించారు.కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి. శాంతయ్య, గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి ఎస్. బషిరూన్ బీ, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కాంట్రాక్టర్ శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో మురుగునీటి శుద్ధి కేంద్రం పనులకు వేగం

లెగసీ వ్యర్థాల తొలగింపును త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 1)

ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పరిధిలో మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఎమ్మిగనూరు పట్టణ శివారులోని డంపింగ్ యార్డును, మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌టీపీ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.మున్సిపాలిటీ పరిధిలోని ఎస్‌టీపీకి విద్యుత్ కనెక్షన్ అందిన అనంతరం



తొలిసారిగా ప్లాంట్‌ను ప్రారంభించగా మోటార్లు దెబ్బతిన్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం మోటార్ల రీవైండింగ్ పనులు కొనసాగుతున్నాయని, మరో మూడు రోజుల్లో అన్ని మోటార్లను ఏర్పాటు చేసి ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో ప్రారంభిస్తామని తెలిపారు.ప్లాంట్ ప్రారంభంలో ఎలాంటి జాప్యం చేయకుండా పనులను పూర్తి చేసి సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా డంపింగ్ యార్డులో ఎన్నో ఏళ్లుగా



పేరుకుపోయిన లెగసీ వ్యర్థాలను త్వరితగతిన పూర్తిగా తొలగించాలని ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. వ్యర్థాల తొలగింపు పనుల్లో వేగం పెంచి, డంపింగ్ యార్డు నిర్వహణను మెరుగుపరచాలని సూచించారు.కార్యక్రమంలో ఆదోని ఆర్డీఓ అరుణ దేవి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజు నాయక్, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచారం

కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి







కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 1)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచార కార్యక్రమం కోడుమూరు నియోజకవర్గంలోని కొత్తపల్లి గ్రామంలో ఉత్సాహభరితంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి, మౌలిక వసతుల కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' కార్యక్రమానికి సంబంధించిన సమాచార కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో కోడుమూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోడుమూరు జనసేన పార్టీ ఇన్‌చార్జి అకేపోగు రాంబాబు, కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు, పార్టీ బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జీలు, జనసేనబీజేపీ శ్రేణులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

లొద్ది పల్లె బైరాపురం గ్రామాల్లో గుండెల్లో నమ్మకం అభివృద్ధి క్షేమం కార్యక్రమం

ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్01(రిపబ్లిక్ న్యూస్)

కర్నూలు జిల్లాఓర్వకల్లు మండలం లొద్దిపల్లె, బైరాపురశీ గ్రామాల్లో 'రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను ప్రారంభించిన పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి ముందుగా లొద్దిపల్లె గ్రామం లో రూ 05 లక్షల తో సీసీ డ్రెయినేజీ పనులకు భూమి పూజ కార్యక్రమం మరియు రూ.40 లక్షలతో NREGS నిధులతో పూర్తయిన సీసీ రోడ్ల పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు,

అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించి, ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల





సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చల్లా లక్ష్మీ ప్రసాద్,మండల అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, ఏపీ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ గంజాయి నాగమని,పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గోవింద్ రెడ్డి,సొసైటీ చైర్మన్ లు నాగేశ్వర రెడ్డి, సుధాకరయ్య,లొద్దిపల్లె గ్రామ నాయకులు పరమేశ్వర రెడ్డి,పుల్లారెడ్డి,గిడ్డయ్య,హుస్సేన్,భైరాపురం గ్రామ నాయకులు ఆదిరెడ్డి,వెంకటాద్రి,రవి,మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బండి ఆత్మకూరులో తీవ్ర ఉద్రిక్తత

డ్యాం ముట్టడికి భారీగా తరలివచ్చిన రైతులు

ప్రాజెక్టుల ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

బండి ఆత్మకూరులో రెండు గంటలకు పైగా రైతుల నిరసన







బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్):- శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చేపట్టిన రైతు శంఖారావం వెలుగోడు ప్రాజెక్టు ముట్టడి తీవ్ర ఉద్రిక్తకు దారితీసింది. వెలుగోడు ప్రాజెక్టు ముట్టడి పేరుతో ఆయన ఇప్పటికే శ్రీశైలం నియోజకవర్గంలోని మహానంది ,వెలుగోడు, బండి ఆత్మకూరు మండలాల్లో రైతులతో సభలు ఏర్పాటు చేసి రైతు శంఖారావం ప్రాజెక్టు ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతులు భారీగా తరలివచ్చారు. వైసీపీ శ్రేణులతో పాటు పార్టీలకు అతీతంగా సాగు, తాగునీరు అవసరాల కోసం రైతులు పెద్ద ఎత్తున రైతు శంఖారావం కార్యక్రమానికి సంఘీభావంగా పెద్ద ఎత్తున తరలివచ్చారు. అయితే చక్రపాణి రెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి రాకపోవడంతో పోలీసులు అడుగడుగునా ఆంక్షలు విధించారు. ఇదివరకే గ్రామాల్లో ముందస్తుగా వైసీపీ శ్రేణులకు పోలీసులు నోటీసులు జారీ చేసి నిలువరించే ప్రయత్నం చేశారు. ఇది ముందే గ్రహించిన శిల్పా చక్రపాణి రెడ్డి మంగళవారం తెల్లవారుజామున మోటార్ సైకిల్ పై బండి ఆత్మకూరుకి చేరుకున్నారు. ఆతర్వాత ఆయన నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు రైతులతో కలిసి వెలుగోడు ప్రాజెక్టు ముట్టడికి వెళ్లే సమయంలో నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి ఎస్సై జగన్మోహన్ ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి వారిని నిలవరించే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే రైతులు పెద్దఎత్తున బండి ఆత్మకూరు చేరుకోవడంతో పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు రైతుల మధ్య తోపులాటలు జరిగింది. తోపులాటలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి చొక్కా కూడా చినిగింది. అయినప్పటికీ వారు రైతులతో కలిసి స్థానిక బస్టాండు ఆవరణలో నిరసన చేపట్టారు. తమను ప్రాజెక్టు ముట్టడికి అనుమతించాల్సిందేనని వారు భీష్మించుకుని కూర్చున్నారు. ఈ నిరసన సుమారు రెండు గంటలకు పైగా సాగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది దీంతో ప్రజలు ఇబ్బంది పడాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న నంద్యాల అడిషనల్ ఎస్పీ సుస్మిత, ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ బండి ఆత్మకూరు చేరుకొని చక్రపాణి రెడ్డికి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ఆయన సశే మీరా అనడంతో పోలీసులు ఆయనను బలవంతంగా లాక్కొని వెళ్లి పక్కనే ఉన్న దుకాణంలో కూర్చోబెట్టారు. అయినప్పటికీ చక్రపాణి రెడ్డి జిల్లా ఉన్నతాధికారులు వచ్చి నీటి విడుదలపై స్పష్టమైన హామీ ఇచ్చేవరకు వెళ్లేది లేదని పట్టుబట్టారు. ఆయనకు మద్దతుగా రైతులు అక్కడి నుంచి పక్కకు కదలకుండా రోడ్డుపై బైఠాయించారు. అక్కడి నుంచి పోలీసు ఉన్నతాధికారులు రెవెన్యూ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆర్డిఓ వెంకట శివ బండి ఆత్మకూరు చేరుకొని నీటి విడుదలపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి త్రాగునీటి అవసరాల కోసం విడుదల చేసేందుకు ప్రయత్నం చేస్తామని రైతులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో రైతులు సహనం కోల్పోయి ఆయన పైన పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ క్రమంలో చక్రపాణి రెడ్డి చక్రపాణి రెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలను వెలుగోడు వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి చిక్కగా పోలీసుల నుంచి తప్పించుకొని మోటార్ సైకిల్ పై మోత్కూరు వరకు వెళ్లారు. అక్కడ ఆయన శిల్పా కార్తీక్ రెడ్డి, శిల్పా భువనేశ్వర్ రెడ్డి ఆయా గ్రామాల రైతులతో కలిసి అక్కడ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు.

త్రాగునీటికి నీటి విడుదల చేపట్టే అవకాశం ఆర్డిఓ వెంకట శివ

ప్రస్తుతం జిల్లా కలెక్టర్ రాజకుమారి ధనియా జిల్లాలో అందుబాటులో లేని కారణంగా నీటి విడుదలపై ఇప్పటికిప్పుడే స్పష్టమైన హామీ ఇవ్వలేమని ఆర్డిఓ వెంకట శివ తెలిపారు. జిల్లా కలెక్టర్ తో చర్చించిన తర్వాత త్రాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేసే చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ ఆర్డిఓ రామకృష్ణకు అంతర్జాతీయ గుర్తింపు.

నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)



నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ గణిత పరిశోధనకు అంతర్జాతీయ గుర్తింపు స్ప్రింగర్ నేచర్ జర్నల్లో ప్రచురితమైన పరిశోధన వ్యాసం ప్రభుత్వ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూనే గణిత రంగంలో పరిశోధనలు కొనసాగిస్తున్న నర్సాపూర్ ఆర్డిఓ రామకృష్ణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది ఆయన రూపొందించిన గణిత పరిశోధన పద్ధతి అంతర్జాతీయంగా గుర్తింపు పొందడంతో పాటు జూలై 23న స్ప్రెండర్ నేచర్లో ప్రచురితమైనట్టు సమాచారం గణితంలో క్లిష్టంగా భావించే పలు సమస్యలను సులభతరం చేసే విధంగా ఆర్డీవో రామకృష్ణ రూపొందించిన ఈ కొత్త పద్ధతి ప్రాధాన్యత సంతరించుకుంది ముఖ్యంగా బౌండరీ వ్యాల్యూ ప్రాబ్లం పరిష్కారానికి ఈ విధానం ఉపయోగపడుతుందని ఆయన పరిశోధనలో పేర్కొన్నారు గణితంలో వివిధ రంగాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో బౌండరీ వాల్యూ సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది ఒక వ్యవస్థకు ప్రారంభం లేదా ముగింపు పరిస్థితులు నిర్దిష్ట పరిమితులు ఉన్నప్పుడు వాటి ఆధారంగా పరిష్కారాన్ని కనుగొనడం ఈ విధానంలో కీలకం ఇలాంటి సమస్యలను మరింత సులభంగా సమర్థవంతంగా పరిశీలించేందుకు ఆర్డిఓ రామకృష్ణ రూపొందించిన గణిత పద్ధతి ఉపయోగపడుతుందని చెబుతున్నారు ఈ పరిశోధన అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపురావడం విశేషంగా నిలిచింది భవిష్యత్తులో వంతెనలు వివిధ నిర్మాణాలు బీన్స్ వంగే విధానాన్ని లెక్కించడంలో ఉపయోగించుకునే అవకాశం ఉందని తెలిపారు నిర్మాణాల డిజైన్ వాటిపై పడే భారం వంగి పరిస్థితులను అంచనా వేయడంలో గణితపరమైన లెక్కలు ఎంతో కీలకము అదేవిధంగా వైద్యరంగంలోనూ ఈ పద్ధతి ఉపయోగ అవకాశాలు చెబుతున్నారు ముఖ్యంగా ఎమ్మార్ ఈసీజీ వంటి వైద్య పరీక్షలు వాల్యూ సంబంధిత సమస్యలను మరింత సులభంగా పరిష్కరించేందుకు ఈ పరిశోధన దోహదపడే అవకాశం ఉందని తెలియజేయడం జరిగింది

నర్సాపూర్లో అనుమతి లేని ప్రైవేట్ ఆసుపత్రి సీజ్?.



నర్సాపూర్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)

నర్సాపూర్ లోని మెదక్ రోడ్లో న్యూ అమ్మ చిన్నపిల్లల జనరల్ హాస్పిటల్ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గణేష్ వర్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీ చేశారు ఆస్పటల్ నిర్వాహన అవసరమైన రిజిస్ట్రేషన్ అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు ఓపిఐపి రిజిస్టర్తో పాటు పేషెంట్ల వివరాలను పరిశీలించారు ఆస్పత్రి డాక్టర్ ఎల్ కిరణ్ కుమార్ విచారించి నోటీసు జారీ చేశారు వెంటనే ఆసుపత్రి మూసివేశారు నోటీసులు ముట్టిన కడుగులోకి సమాధానం ఇవ్వాలని వైద్య అధికారులు ఆదేశించడం జరిగింది. ఎవరైనా అనుమతులు లేకుండా వివిధ గ్రామాలలో ఆర్ఎంపీలు ఆస్పత్రిలో పెట్టుకున్నా తమ అనుమతులు తప్పకుండా ఉండాలని లేనిచో చర్యలు తీసుకుంటామని వైద్య శాఖ అధికారులు తెలిపారు.

రేణిగుంట జడ్పీ బాలికల హైస్కూల్ వద్ద రోడ్డు ప్రమాదం....

విద్యార్థినిని ఢీకొన్న ద్విచక్రవాహనం..

రేణిగుంట సెప్టెంబర్ 1:(రిపబ్లిక్ న్యూస్)



రేణిగుంటలోని జడ్పీ బాలికల హైస్కూల్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. బడికి వెళ్తున్న ఆరవ తరగతి విద్యార్థినిని అతివేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బాధితురాలు రోజూ మాదిరిగానే పాఠశాలకు వెళ్తుండగా, ఎదురుగా అతివేగంగా దూసుకొచ్చిన పల్సర్ 125 సి సి బైక్ ఆమెను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చిన్నారి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే స్పృహ కోల్పోయి పడిపోయింది.అపస్మారక స్థితిలో ఉన్న విద్యార్థినిని చూసి చుట్టుపక్కల వారు వెంటనే స్పందించారు. స్థానిక వాహనం సహాయంతో తక్షణమే ఆమెను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తున్నారు.పాఠశాలల వేళల్లో రద్దీగా ఉండే ప్రాంతాలలో ఇలాంటి అతివేగపు వాహనాల దూకుడు పెరిగిపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ సమయాల్లో పోలీస్ సిబ్బందిని నియంత్రించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మైనర్ బాలురు వాహనాలు నడిపితే కఠిన చర్యలు : సీఐ జయచంద్ర

రేణిగుంట ంవజూ :1(రిపబ్లిక్ న్యూస్)



ఈ రోజు రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద మైనర్ బాలుడు వాహనం నడుపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రమాదానికి కారణమైన ఘటనపై రేణిగుంట పోలీసులు చర్యలు తీసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి మైనర్ బాలుడిపై, అలాగే అతని తల్లిదండ్రులపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. అనంతరం సీఐ జయ చంద్ర మైనర్ బాలుడి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రమాదాలు మరియు చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు.మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి ఉంటుందని సీఐ హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించేలా చూడాలని సూచించారు.మైనర్ బాలురు వాహనాలు నడుపుతూ పట్టుబడితే, వాహనం నడిపిన బాలుడితో పాటు వాహనాన్ని ఇచ్చిన తల్లిదండ్రులపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రేణిగుంట పోలీసులు తెలిపారు.

రామాజీపేట్ లో మౌనిక విజయ్ ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





రాయికల్ మండలం సెప్టెంబరు,01(రిపబ్లిక్ న్యూస్)



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన సూర మౌనిక విజయ్ , కమీరె లక్ష్మీ రాజం గార్లకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపి చీరలు కానుకగా అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గ్రామానికి చెందిన యూత్ నాయకులు అంబాల వంశీకృష్ణ కూతురు ఆదిక్ష పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గంగారెడ్డి ,కోల శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి, తంగెళ్ల రమేష్, సర్పంచ్ మోహన్, పాక్స్ వైస్ చైర్మన్ భీతి మోహన్ రెడ్డి,దొంగ గంగారెడ్డి,గుజ్జులా మోహన్ రెడ్డి, అంబాల రాము,వార్డు సభ్యులు నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సిఐ సాయి ప్రసాద్

చౌడేపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 01



పుంగనూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి ప్రసాద్ చౌడేపల్లి బస్టాండ్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు. రోడ్డుపై ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని ఆయన ప్రయాణికులకు సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం, త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్లో ప్రయాణించడం, అతివేగం వంటి ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరి పాటించాలని ఆయన కోరారు. నిబంధనలో ఉల్లంఘిస్తే పోలీసులు చర్యలు తీసుకుంటామని ఆయన ప్రయాణికులకు తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, ఇన్సూరెన్స్ తదితర సరైన ధ్రువపత్రాలేని వాహనదారులకు జరిమానా విధించారు. రహదారి భద్రత కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మండల కార్యాలయాలను సందర్శించిన గువ్వల రమేష్ రెడ్డి





చౌడేపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 01 రిపబ్లిక్ న్యూస్

చౌడేపల్లి మండల కార్యాలయాలను నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్శించిన చౌడేపల్లి మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి. అధికారంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మండల అభివృద్ధిపై ఆరా తీశాడు. అధికారులు ప్రజలతో మనకేమై బాధ్యతాయుతంగా ప్రజల పట్ల అందించుకోవాలని సూచించాడు. అంతేకాకుండా మండలంలో నీటి సమస్య లేకుండా చూడాలని, మూడు సమస్యలపై ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ తెలియజేశారు. ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి సకాలంలో బిల్లులు వచ్చేలా చూడాలని, పోలేదు శాతం పెంచి మండలాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. వెలుగు సమయం యొక్క అధికారులతో ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పార్వతి, ఎంపీడీవో లీల మాధవి, వెలుగు సమాఖ్య అధికారి సుబ్రహ్మణ్యం, మండల నాయకులు బోయకొండ సుబ్బు, జంపాల శ్రీనివాసులు నాయుడు, అర్జున్ రాయల్, పూల చంద్రమౌళి ,బాబు నాయుడు, గిరి నాయుడు, బోయకొండ సోము, ఎస్ఎండి ఘనీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, గువ్వల రమేష్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

మరోమారు సిజెపి ఆందోళన !

సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)

కాక్రోచ్ జనతా పార్టీ మరో ఆందోళనకు సిద్ధమవుతోంది. కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీజేపీ సెప్టెంబర్ 5న ఈ మార్చ్ చేపడుతోంది. గతంలో ఢిల్లీలో జరిగిన ఆందోళన సందర్భంగా కేసుల ఎత్తివేత, విద్యార్థులకు పరిహారం వంటి హామీలను కేంద్రం ప్రకటించింది. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అయితే హామీలు అమలు చేయాలని గతకొంత కాలంగా సిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. సెప్టెంబర్ 5న ఢిల్లీలో నిర్వహించనున్న నిరసన మార్చ్‌ను అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు ఈ మార్చ్ నిర్వహించనున్నట్లు సీజేపీ ప్రకటించింది. ప్రస్తుతం ఈ అంశంలో న్యాయపరంగా జోక్యం చేసుకోవాల్సినంత అత్యవసర పరిస్థితి లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే నిరసన సందర్భంగా ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో మరోమారు ఆందోళన చేస్తే ఢిల్లీలో ఉద్రిక్తతలు నెలకొంటాయని, మార్చ్‌కు అనుమతి నిరాకరించాలని రిటైర్డ్ పోలీస్ అధికారి సుప్రీంను ఆశ్రయించారు. సెప్టెంబర్ 5న జరగనున్న నిరసన మార్చ్ శాంతిభద్రతలు, విధానపరమైన అంశాలతో ముడిపడి ఉందని సీజేఐ సూర్యకాంత్ తెలిపారు. వీటిని సంబంధిత శాంతిభద్రతల సంస్థలు, ఇతర భాగస్వాములు పరిష్కరించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం కోర్టు జోక్యం చేసుకోవాల్సిన బలమైన కారణాలు కనిపించడం లేదని స్పష్టం చేశారు. రిటైర్డ్ ఢిల్లీ పోలీస్ అధికారి రాజేంద్ర సింగ్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. జూలై 20న జంతర్ మంతర్ దగ్గర జరిగిన సీజేపీ నిరసన సందర్భంగా గాయపడిన పోలీసు సిబ్బందికి పరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టాన్ని బాధ్యుల నుంచి వసూలు చేయాలని పిటిషన్‌లో కోరారు. పార్లమెంట్, ఇతర కీలక ప్రభుత్వ సంస్థలకు సమీపంలో నిర్వహించే నిరసనలకు సంబంధించి ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించాలని పిటిషనర్ కోరారు. నిరసనలు నిర్వహించకూడని ప్రాంతాలు లేదా రక్షిత ప్రాంతాలను సహేతుకమైన పరిధిలో



ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది ఈ అంశానికి సంబంధించిన అనేక విషయాలను ఇంకా పరిశీలించాల్సి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రతి అంశాన్ని సుప్రీంకోర్టు పరిశీలించలేదని సీజేఐ స్పష్టం చేశారు. ముందుగానే దీనిపై ఎలాంటి నిర్ణయాలు ప్రకటించ లేమని సుప్రీం స్పష్టం చేసింది. అలాగే నిరసనలకు సంబంధించిన అంశాలను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన హై పవర్డ్ కమిటీని ఆశ్రయించాలని సీజేఐ సూచించారు. అన్ని అంశాలను మేము పరిశీలించలేం. ప్రతి విషయంపైనా వ్యాఖ్యానించం. మేము ఏర్పాటు చేసిన హై పవర్డ్ కమిటీని ఆశ్రయిం చండని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఒక్కో అంశాన్ని కమిటీ పరిశీలించి తమ అభిప్రాయాలను కోర్టుకు సమర్పిస్తుందని తెలిపారు. ఈ కమిటీని సీజేఐ 'తటస్థ అంపైర్'గా అభివర్ణించారు. నిరసనలకు సంబంధించిన విస్తృత విధానపరమైన, శాంతిభద్రతల అంశాలపై సంబంధిత వర్గాలు చర్చించు కోవాలని సూచించారు.ఈ సందర్భంగా సెప్టెంబర్ 5న ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు సీజేపీ తాజా నిరసన మార్చ్ నిర్వహించనున్నట్లు కోర్టుకు తెలియజేశారు. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనున్న విషయాన్ని పిటిషనర్ సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విదేశీ ప్రముఖులు ఢిల్లీకి రానున్న నేపథ్యంలో భద్రతా పరమైన ఆందోళనలు ఉన్నాయని, అందువల్ల నిరసన మార్చ్‌ను బ్రిక్స్ సదస్సు పూర్తయ్యే వరకు వాయిదా వేయాలని ఆయన వాదించారు. అయితే సీజేఐ స్పందిస్తూ.. 'ఇవి శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలు. నిర్ణయం శాంతిభద్రతల సంస్థలే తీసుకోవాలి. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరిస్తారని మేము విశ్వసిస్తున్నాం, ఆశిస్తున్నాం. ప్రస్తుతానికి మేము జోక్యం చేసుకోవడానికి బలమైన కారణాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఒకవేళ నిరసన సందర్భంగా ఏదైనా అవాంఛనీయ లేదా ఆందోళనకర ఘటన చోటుచేసుకుంటే.. పిటిషనర్ కొత్తగా దరఖాస్తు చేసుకుని కోర్టును ఆశ్రయించవచ్చని సీజేఐ తెలిపారు. ఈ కేసును నిరసనలు, వాటికి సంబంధించిన ఇతర అంశాలపై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పిటిషన్లతో కలిపి తదుపరి విచారణకు తీసుకోవాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. మొత్తంగా ఇప్పుడు సెప్టెంబర్ 5 మరోమారు చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీలో ర్యాలీతో నిజంగానే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందా అన్నదే ప్రశ్న. ఎందుకంటే గత ఆందోళనలో అసాంఘిక శక్తులు చేరాయి. ఖలిస్తాన్, ఇస్లామిక్ ఉగ్రవాదులు చేరారన్న సమాచారం ఇంటిలిజెన్స్ వద్ద ఉంది. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు తీసుకునే నిర్ణయం కీలకం కానుంది.

తదుపరి అమెరికా అధ్యక్షుడు ఎవరు?

తెరపైకి రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేరు

ఇప్పుడే అలాంటి చర్చ అవసరం లేదన్న ట్రంప్

వాషింగ్టన్,సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్) అమెరికా తదుపరి అధ్యక్షుడిగా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేరు తెరపైకి వస్తున్న వేళ డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2028 ప్రెసిడెంట్ ఎలక్షన్స్‌లో పోటీచేసే అవకాశాలపై మాట్లాడిన అగ్రరాజ్య అధ్యక్షుడు.. ఆ విషయమై ఇప్పుడే చర్చ అక్కర్లేదని సమాధానాన్ని దాటవేశారు. 'హెగ్సెత్ అద్భుతంగా పనిచేస్తున్నారు. అయితే ఇలాంటి విషయాల గురించి మాట్లాడేందుకు ఇది తొందరపాటు చర్య అవుతుంది. ముందుగా నవంబర్‌లో జరిగే మధ్యంతర ఎన్నికలను పూర్తి చేయాలి' అని ట్రంప్ అన్నారు. యూఎస్ ప్రెసిడెంట్‌గా రెండు పర్యాయాలు మాత్రమే కొనసాగే అవకాశమున్న ట్రంప్.. 2029లో ఆ పదవి నుంచి తప్పుకోనున్నారు. దీంతో ఆయన 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' ఉద్యమాన్ని ముందుకు నడిపించే తదుపరి నేత ఎవరన్న దానిపై రిపబ్లికన్ పార్టీలో చర్చ జోరందుకుంది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్లు ఇప్పటికే వినిపిస్తున్నా.. తాజాగా ఆ లిస్ట్‌లో హెగ్సెత్ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఇటీవల ఐయోవా స్టేట్ ఫెయిర్‌లో రిపబ్లికన్ల తరఫున హెగ్సెత్ ప్రచారం చేయడం ఈ ఊహాగానాలకు బలం చేకూర్చినట్లైంది. అయితే ఈ వార్తలను హెగ్సెత్ ఖండించారు. అవి '100 శాతం అవాస్తవం' అని సోషల్ మీడియాలో పేర్కొన్నారాయన. హెగ్సెత్ గతంలో ఆర్మీ నేషనల్ గార్డ్‌లో పనిచేశారు. అనంతరం ఫాక్స్ న్యూస్ ఛానల్‌లో టీవీ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వంలో రక్షణ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే ఆయన రాజకీయ భవితవ్యంపై ట్రంప్ మరింత ఆసక్తికరంగా స్పందించారు. 'ప్రస్తుతం ఆయనకు సైన్యం, సైనికుల సంక్షేమం తప్ప మరేదీ ముఖ్యం కాదు' అని వ్యాఖ్యానించారు. మరోవైపు 2028 అధ్యక్ష ఎన్నికల కోసం పలువురు నేతలు ఇప్పటికే అంతర్గతంగా సన్నాహాలు ప్రారంభించి ఉండొచ్చని ట్రంప్ చెప్పారు. ఏది ఏమైనా ట్రంప్ వారసుడిగా అధికారికంగా ఎలాంటి నిర్ణయం ప్రకటించనప్పటికీ.. జేడీ వాన్స్, మార్కో రూబియో, హెగ్సెత్ వంటి పేర్లు వినిపిస్తుండటం రిపబ్లికన్ పార్టీలో 2028 పోరుపై ఆసక్తి రేపుతోంది.

రష్యా సైన్యంలో 51మంది భారతీయులు మృతి

విదేశాంగ శాఖ సెక్రటరీ విక్రమ్ మిశ్రీ వెల్లడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)



రష్యా సైన్యంలోని 51 మంది భారతీయులు మరణించారని విదేశాంగ శాఖ సెక్రటరీ విక్రమ్ మిశ్రీ వెల్లడించారు. మొత్తం 227 మంది రష్యాలో సైన్యంలో చేరగా ఇప్పటివరకూ 139 మంది బయటకు వచ్చేశారని అన్నారు. మిగిలిన వారినీ వెనక్కు తీసుకొచ్చేందుకు రష్యాతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కిర్గిస్థాన్ పర్యటన నేపథ్యంలో సోమవారం మీడియా అడిగిన ప్రశ్నలకు విదేశాంగ శాఖ సెక్రటరీ ఈ వివరాలను వెల్లడించారు.

ఈ అంశంలో రష్యాతో వివిధ స్థాయిల్లో చర్చలు జరుగుతున్నాయని మిశ్రీ చెప్పారు. మాస్కోలోని భారతీయ ఎంబసీ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ భారతీయులను వెనక్కు రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. భారతీయులు త్వరగా సైన్యం నుంచి డిశ్చార్జ్ అయ్యేలా రష్యా చర్చలు తీసుకోవాలని కోరినట్టు చెప్పారు. రష్యా-భారత్ వాణిజ్యం గురించి కూడా మిశ్రీ మాట్లాడారు. గతేడాది భారత్‌లో రష్యన్ దిగుమతిదారుల సమావేశంలో అక్కడి సంస్థలు ఉత్సాహంగా పాల్గొన్నాయని చెప్పారు. భారత్ నుంచి దిగుమతులను పెంచేందుకు ఉత్సుకత ప్రదర్శించాయని చెప్పారు. తదుపరి రష్యాలో జరుగునున్న సమావేశంలో భారతీయ ఎగుమతిదారుల ఫోరం సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఈ విషయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ సానుకూలంగా స్పందించారని అన్నారు. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ఇటీవల కిర్గ్ రిపబ్లిక్ దేశ పర్యటనకు వెళ్లారు. ఈ క్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కూడా సమావేశం అయ్యారు. యుద్ధాలకు శాశ్వత ముగింపు పలికేందుకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

పల్లె ప్రగతికి పవన్ పథం...

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిలో కొత్త ఊపు

అమరావతి, సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి దిశగా ఆయన చేపడుతున్న కార్యక్రమాలపై చర్చ జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల మెరుగుదల, స్థానిక పాలనను బలోపేతం చేయడం, గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, ప్రజా సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ శాఖల పనితీరును మరింత ప్రజలకు చేరువ చేసే ప్రయత్నం కొనసాగుతోంది.


గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక ఆస్తులను సృష్టించడం, స్థానిక సంస్థలకు అవసరమైన సహకారం అందించడం వంటి అంశాలు కీలకంగా మారుతున్నాయి. గ్రామాల అభివృద్ధి కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత కాకుండా ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలన్న దృక్పథం ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

పల్లె ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు చివరి కుటుంబానికి చేరేలా పథకాలు, కార్యక్రమాల అమలుపై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ దిశగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో తీసుకుంటున్న చర్యలు గ్రామీణ ప్రజల్లో ఆశాభావాన్ని పెంచుతున్నాయి.

పల్లె బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అన్న భావనకు అనుగుణంగా గ్రామీణ మౌలిక వసతులు, స్థానిక పాలన, పరిశుభ్రత, ప్రజా సౌకర్యాలపై మరింత దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

అటవీపర్యావరణ పరిరక్షణలో పవన్ కళ్యాణ్ కీలక చర్యలు

1. 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్'
రాష్ట్రంలోని 1,053 కి.మీ. సముద్రతీరానికి 5 కి.మీ. వెడల్పుతో గ్రీన్‌బెల్ట్ అభివృద్ధి చేసే ప్రణాళిక.
202627లో 8,888 హెక్టార్లలో మొక్కలు నాటే కార్యాచరణ.
తీర జిల్లాలకు సుమారు 70 లక్షల మొక్కలు కేటాయింపు.
సుమారు 5,000 హెక్టార్లలో పామ్ ప్లాంటేషన్లు చేపట్టే లక్ష్యం.
2. మడ అడవుల విస్తరణలో గణనీయమైన పురోగతి
202425లో 740 హెక్టార్లు,



202526లో 1,930 హెక్టార్లు మడ అడవులు పెరిగాయి.
రెండేళ్లలో కలిపి సుమారు 2,670 హెక్టార్ల విస్తరణ నమోదైంది.
దేశంలో మడ అడవుల విస్తరణలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచినట్లు అటవీ శాఖ సమీక్షల్లో వెల్లడైంది.
మరో 305 హెక్టార్ల మడ అడవుల పునరుద్ధరణకు వీ×ూ×-×× కింద చర్యలు చేపట్టాలని ఆదేశాలు.
3. ₹24 కోట్లతో 'అరణ్యారామం'
మంగళగిరి ూ××మీ సమీపంలో ₹24 కోట్ల అంచనా వ్యయంతో అటవీ పరిశోధన, శిక్షణ, పర్యవేక్షణ కేంద్రం ఏర్పాటు.
అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, పరిశోధనలకు ఇది కీలక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళిక.
4. ₹18 కోట్లతో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీ అభివృద్ధి
రాజమహేంద్రవరం సమీపంలోని ూూ ళీశీతీవర్ ూూఘిుఎవఎఎలో శాశ్వత భవనాల నిర్మాణానికి సుమారు ₹18 కోట్లు.
అటవీ అధికారులకు ఆధునిక శిక్షణ, శాస్త్రీయ అటవీ నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం.
5. 'వనమానం' ద్వారా భారీగా మొక్కలు నాటడం
202526లో 5.58 కోట్ల మొక్కలను 1.79 లక్షల హెక్టార్లలో నాటే లక్ష్యం.
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఒకే రోజులో కోటి మొక్కలు నాటే కార్యక్రమం.
2047 నాటికి రాష్ట్ర హరిత కవర్‌ను 50 శాతానికి పెంచే దీర్ఘకాలిక లక్ష్యం.
6. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం
శేషాచలం అడవుల్లో ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు అటవీపోలీస్ ప్రత్యేక బృందాలు, థర్మల్ డ్రోన్లు, సీసీ కెమెరాలు, బారికేడ్లు, విస్తృత గస్తీ వంటి చర్యలకు ప్రాధాన్యం.
సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశాలు.
7. 'ఆపరేషన్ కుంకీ'తో ఏనుగుల సమస్యకు పరిష్కారం
రైతుల పంటలను, ప్రజలను కాపాడటంతో పాటు అడవి ఏనుగులకు హాని కలగకుండా కుంకీ ఏనుగుల సహాయంతో వాటిని తిరిగి అడవుల్లోకి మళ్లించే చర్యలు.
చిత్తూరు జిల్లాలో మూడు శిక్షణ పొందిన కుంకీ ఏనుగులతో తొలి విజయవంతమైన ఆపరేషన్ నిర్వహించారు.
8. తీర ప్రాంత కాలుష్య నియంత్రణ
ఉప్పాడ ప్రాంతంలో పారిశ్రామిక, తీర ప్రాంత కాలుష్యాన్ని అరికట్టేందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక.
తీరానికి సమీపంలోని పరిశ్రమల్లో కాలుష్య ఆడిట్, పారిశ్రామిక వ్యర్థాలపై పర్యవేక్షణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి ఆదేశాలు.
మత్స్యకారులు, స్థానిక యువతను కాలుష్య పర్యవేక్షణలో భాగస్వామ్యం చేయడంపై దృష్టి.

జిడిపి వృద్ధిరేటు గణాంకాల గారడీ

ధరలు మోత మోగిస్తుంటే..వృద్ధి ఎలా సాధ్యం

ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ జైరామ్ రమేశ్

న్యూఢిల్లీ సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)



భారత దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించిందన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. అవన్నీ ప్రచారార్భాటమేనని కొట్టిపారేశారు. గణంకాల గారడీతో మోదీ ప్రభుత్వం ప్రజలను భ్రమల్లో ముంచెత్తు తోందని ఎంపీ జైరాం రమేశ్ ఆరోపించారు. దేశంలో పెట్టుబడులు, వినియోగం మందగించాయని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం 'హై వోల్టేజ్' ధరల భారాన్ని సామాన్యులపై మోపుతోందని ఆరోపించారు. ముడిసరకుల ధరలు పెరగడంతో సామాన్యుల సొంతింటి కలలు కల్లలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధరాభారం కేవలం వంటింటికే పరిమితం కాలేదని అన్నారు. రాగి వైర్ ధర రూ. 850 నుంచి రూ. 1,700 కి, అల్యూమినియం ధర రూ. 350 నుంచి రూ. 650 కి చేరిందని వెల్లడించారు. 1,000 చదరపు అడుగుల ఇంటికి వైరింగ్ ఖర్చు రూ. 50 వేల నుంచి లక్ష రూపాయిలకు పెరిగిందని చెప్పారు. హోమ్ అప్లయన్సెస్, ఎల్ఈడీ లైట్లు, ఫ్యాన్లు, సోలార్ ప్యానెళ్ల ధరలు 10 నుంచి 20 శాతం వరకు పెరిగాయని అన్నారు. స్విచ్ సాకెట్లు, మెయిన్ లైన్ కేబుల్స్, టైల్స్, కార్మికులు ఖర్చు ఇలా అన్ని పెరిగాయని అన్నారు. ధరాభారం అన్ని వైపుల నుంచి ప్రజలకు షాకులిస్తోందని వ్యాఖ్యానించారు. ఇంత జరుగుతున్నా కూడా మోదీ ప్రభుత్వం మాత్రం వాస్తవాలను మరుగున పరిచి, గణాంకాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తూ ఉందని మండిపడ్డారు. త్రైమాసిక జీడీపీ గణాంకాలు దేశంలోని పరిస్థితుల్ని తప్పుగా చూపిస్తున్నాయని అన్నారు. వీక్ సెంటీమెంట్‌ను ప్రతిఫలించట్లేదని చెప్పారు. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత జీడీపీ 7.8 శాతం వృద్ధి సాధించడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. భారత్ ప్రగతిబాటలో దూసుకుపోతుంటే నిరాశావాదులు మాత్రం అసత్యాలను ప్రతిధ్వనిస్తున్నారని విమర్శించారు. ఈ వృద్ధి రేటు భారతీయుల సమష్టి శక్తికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఈ వృద్ధి రేటుకు కొనసాగించేందుకు భారతీయులు దేశీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా సూచించారు.

కనకదుర్గమ్మకు బంగారు జడ సమర్పణ

విజయవాడ, సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)



ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ప్రత్యేక కానుక సమర్పించారు. సుమారు రూ.11 లక్షల విలువైన బంగారు జడను అమ్మవారికి సమర్పించారు. దాదాపు 130 నుంచి 160 గ్రాముల బంగారంతో సంప్రదాయ శైలిలో రూపొందించిన ఈ ఆభరణంలో లక్ష్మీదేవి, ఇతర దైవిక రూపాలతో పాటు ఆకుపచ్చ రాళ్లు, ముత్యాలను అలంకరించారు. అమ్మవారి పట్ల తన భక్తిని చాటుతూ ఈ కానుకను సమర్పించినట్లు చెప్పారు.

నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలపై సమీక్ష

డిసిహెచ్ శివదయాల్





మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)
నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని నేడు సందర్శించిన అధికారులు ఆసుపత్రిలో అందిస్తున్న వివిధ వైద్య సేవలు, సౌకర్యాలు మరియు ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమగ్రంగా సమీక్షించారు.
ఈ సందర్భంగా ఆసుపత్రిలో మాతృత్వ మరియు చిన్నపిల్లల వైద్య సేవలు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, అంటువ్యాధులు కాని వ్యాధుల (ఎన్ సీ డి) సేవలు తదితర విభాగాల పనితీరును పరిశీలించారు.
ఈ సందర్భంగా డిసిహెచ్ శివదయాల్ మాట్లాడుతూ..రోగులకు సకాలంలో, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాల అధికారులు, వైద్యులు మరియు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మరియు చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. అవసరమైన పరీక్షలు, చికిత్సలు మరియు ఇతర ఆరోగ్య సేవలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
అదేవిధంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ విభాగాలలో రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.ఎన్ సీ డి
సేవల కింద మధుమేహం, అధిక రక్తపోటు వంటి అంటువ్యాధులు కాని వ్యాధుల గుర్తింపు, పరీక్షలు, చికిత్స మరియు ఫాలోఅప్ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.
అలాగే ఆసుపత్రిలో ఆహార నాణ్యత, డైట్ సేవలు మరియు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. రోగులకు అందించే ఆహారం పరిశుభ్రంగా, పోషక విలువలతో ఉండేలా చూడాలని, ఆసుపత్రి ప్రాంగణం మరియు వార్డులలో ఎల్లప్పుడూ పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు.
విధులు నిర్వహిస్తున్న సమయంలో అన్ని స్థాయిల ఉద్యోగులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు (ఐ డి కార్డ్) ధరించాలని స్పష్టం చేశారు. దీనివల్ల రోగులు, వారి సహాయకులు సిబ్బందిని సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు.
అదేవిధంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలకు సంబంధించి ఎచ్ ఓ డి లు మరియు ఫ్యాకల్టీ వారీగా బాధ్యతలను స్పష్టంగా కేటాయించి, ప్రతి విభాగం పనితీరుపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి ఉద్యోగి తనకు కేటాయించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన, నాణ్యమైన మరియు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.

భూ రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో అభ్యంతరాల కోసం అప్పీల్ చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)మెదక్ జిల్లాలో భూ రీసర్వే పూర్తయిన గ్రామాల్లో అభ్యంతరాల కోసం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆపిల్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.మంగళవారం మెదక్ తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో భూ సర్వే పూర్తయిన ఆరు గ్రామాల్లో భూ సమస్యలపై అభ్యంతరాలు ఉంటే 9(2) యాక్ట్ ద్వారా అప్పీల్ చేసుకుంటే తహసిల్దార్ కార్యాలయంలో డి టి లెవల్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ అధికారుల ద్వారా సమస్యలకు పరిష్కారం అవుతుందని అన్నారు.తహసిల్దార్ కార్యాలయంలో రిసర్వే అప్పీల్ కోసం కౌంటర్లను ఏర్పాటు చేయని అదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, ఏడి ల్యాండ్ సర్వే కిషన్, తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదు పక్కాగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)
జిల్లాలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నమోదు చేయాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.
మంగళవారం టేక్మాల్ మండలంలోని ఎల్లుపేట్ గ్రామంలో జరుగుతున్న పంటల నమోదును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నమోదు చేయాలని, ప్రతి రైతు సాగు చేస్తున్న పంట, విస్తీర్ణం, సాగు విధానం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పంటల నమోదును పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే మెదక్ జిల్లాలో 6.9 శాతం పంట నమోదు పూర్తయినట్లు వివరించారు.రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంటల వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేసి, పంటల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు.
క్షేత్రస్థాయిలో పంటల నమోదును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నమోదైన వివరాలు వాస్తవ సాగుకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశాన్ని నిర్ధారించాలని సూచించారు. పంటల నమోదు ప్రక్రియను సెప్టెంబర్ 30 వరకు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసి, సమగ్ర వివరాలను సంబంధిత శాఖకు అందజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, స్థానిక తహసీల్దార్, తులసి రామ్ ,స్థానిక సర్పంచ్, నరసింహారెడ్డి, ఏ ఈ ఓ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల ఆసుపత్రి.. ఇది పాడుబడిన భవనమా

వికొడిపల్లి పశువుల ఆసుపత్రిలో అస్తవ్యస్త నిర్వహణపై విమర్శలు



నర్సాపూర్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్) కౌడిపల్లి మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రి నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని స్థానికులు, రైతులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు, చెత్తాచెదారం, గడ్డి పేరుకుపోవడంతో ఆసుపత్రి పాడుబడిన భవనాన్ని తలపిస్తోందని విమర్శిస్తున్నారు.ప్రతిరోజూ పశువులకు వైద్యం అందించేందుకు రైతులు, పశు పోషకులు ఆసుపత్రికి వస్తున్నప్పటికీ, పరిసరాల పరిశుభ్రతపై తగిన శ్రద్ధ చూపడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పశువులు, గొర్రెలకు చికిత్స నిమిత్తం వచ్చే రైతులు, కాపరులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.పశువుల ఆరోగ్య సంరక్షణకు కీలకమైన ఆసుపత్రి ప్రాంగణాన్ని నిర్లక్ష్యం చేయడం తగదని స్థానికులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు, పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని రైతులు, స్థానికులు కోరుతున్నారు.

మైతాఫూర్ లో ఉపాధి హామీ గ్రామ సభలు.



రాయికల్ మండలం సెప్టెంబర్,01(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాఫూర్ గ్రామంలో ఉపాధిహామీ గ్రామ సభ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ వార్డు సభ్యులు సద్ది సంగీత లక్ష్మణ్ అనుమల్ల రమ సత్యనారాయణ బుస గంగా మల్లయ్య కూర్మ దివాకర్ రెడ్డి బొమ్మన లక్ష్మి బాబు పంచాయతీ కార్యదర్శి బూదరపు మహేష్ అంగన్వాడి కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాయికల్లో నూతన వధూవరులను ఆశీర్వదించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



రాయికల్ మండలం సెప్టెంబర్ 01(రిపబ్లిక్ న్యూస్)జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన పడిగేల నరసింహ – సునీత గార్లకు ఇటీవలే వివాహం కాగా వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెళ్లి కానుకగా చీర అందజేసి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. వెంట నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, (ప్యాక్స్) చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శి మోఖీద్. రాయికల్ పట్టణ అధ్యక్షుడు వాసం రాజేందర్, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, కో ఆప్షన్ ఇర్ఫాన్, మురళి.మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంద్ర రమాదేవి-అచ్యుత్ రావు, మచ్చ శేఖర్, గన్నే రాజారెడ్డి, గుజ్జుల మోహన్ రెడ్డి, రాయికల్ మాజీ మున్సిపాల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు, తిరుపతి గౌడ్. యువజన నాయకులు కటకం సాయి, కొత్తపెళ్లి అరవింద్, ఇప్ప శ్రీకాంత్, అభి, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు

దళిత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక సంక్షేమ చర్యలు చేపట్టాలి

₹12 లక్షల ఆర్థిక సహాయం, ఇళ్ల స్థలాలు, ఉచిత బస్సు పాస్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

దళిత జర్నలిస్టుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాషాపోగు జాన్





సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)
సంగారెడ్డి: దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని దళిత జర్నలిస్టుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాషాపోగు జాన్ డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.
మంగళవారం సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాషాపోగు జాన్, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా రామని అశోక్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షుడిగా కందుకూరి కృష్ణను నియమించారు.
దళిత జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సంఘం నాయకులు కోరారు. అంబేద్కర్ అభయహస్తం పథకం కింద అర్హులైన దళిత జర్నలిస్టులకు ₹12 లక్షల ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఇల్లు లేదా ఇంటి స్థలం లేని దళిత జర్నలిస్టులను గుర్తించి ఇళ్ల స్థలాలు, ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వారి కుటుంబాలకు కూడా తగిన సంక్షేమ ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఉచిత బస్సు పాస్.. హెల్త్ కార్డులు ఇవ్వాలి

విధి నిర్వహణలో నిరంతరం ప్రయాణించే దళిత జర్నలిస్టులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సౌకర్యం జర్నలిస్టులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.
అదేవిధంగా దళిత జర్నలిస్టులకు ప్రభుత్వ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక ఆరోగ్య భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

సంఘాన్ని మరింత బలోపేతం చేస్తాం: రామని అశోక్

నూతన జిల్లా అధ్యక్షులు రామని అశోక్ మాట్లాడుతూ జిల్లాలోని దళిత జర్నలిస్టులందరినీ సమన్వయం చేసుకుంటూ వారి హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తానన్నారు.
దళిత జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో సంఘం తరఫున పోరాటాలు చేపడతామని తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతతో సంఘాన్ని జిల్లా స్థాయిలో మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం: కాషాపోగు జాన్, యాదగిరి

వ్యవస్థాపక అధ్యక్షులు కాషాపోగు జాన్, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు.
దళిత జర్నలిస్టుల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిశీలించి ప్రభుత్వం తగిన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు, డిమాండ్లు పరిష్కరించే వరకు సంఘం తరఫున నిరంతర పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.జర్నలిస్టుల సంక్షేమం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణే సంఘం ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు.

రత్నకుమార్ హాజరు

ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్తో పాటు పలువురు దళిత జర్నలిస్టులు పాల్గొన్నారు. నూతన జిల్లా కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.
జిల్లా స్థాయిలో సంఘాన్ని మరింత విస్తరించి, దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

దళిత జర్నలిస్టులకు అంబేద్కర్ అభయహస్తం 12లక్షలు రూ. వేంటనే అమలు చేయాలి

దళిత జర్నలిస్ట్ ఫోరం (డీజే ఏఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి
సెప్టెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)
: రేవంత్ రెడ్డి ప్రభుత్వం దళిత జర్నలిస్టులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని దళిత జర్నలిస్ట్ ఫోరం (డీజేఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళిత జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రకటించిన “అంబేద్కర్ అభయహస్తం” పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అర్హులైన దళిత జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని, అలాగే అక్రిడేషన్ కమిటీలలో దళిత జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించి మెంబర్లుగా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో దళిత జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే అమలు చేయాలని ఆయన అన్నారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారని తెలిపారు.దళిత జర్నలిస్టుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారికి ఇళ్లతో పాటు ఇతర సంక్షేమ పథకాల్లోనూ ప్రాధాన్యత కల్పించాలని కాశపోగు జాన్ కోరారు. దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం దళిత జర్నలిస్ట్ ఫోరం (డి జె ఎఫ్) నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రాపాక విజయరాజు, సీనియర్ జర్నలిస్టులు విలాస్, రాజు, అశోక్ తో పాటు పలువురు దళిత జర్నలిస్టులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

రాయలసీమ ద్రోహి చంద్రబాబు

జిల్లా ప్రజల త్యాగాలు భూదానాల ఫలితమే శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం

రాయలసీమ ప్రజలకు కనీసం త్రాగునీరు కూడా ఇవ్వలేరా?

మన భూభాగం నుంచి ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తారు కానీ

నీళ్ల కోసం మనం అడుక్కోవాల్సిన దుస్థితి

కృష్ణా డెల్టాకు సాగునీరు తెలంగాణ జలదోపిడి చేస్తున్న పట్టించుకోరు

ఇదేనా మీ పరిపాలన బాబు

ప్రగల్భాలు పలికే ఎమ్మెల్యేలు ఎక్కడ దాక్కున్నారు?

కూటమి ప్రభుత్వంలో అన్నదాత ఎక్కడైనా సుఖంగా ఉన్నారా?

ఏన్ని ఆంక్షలు విధించిన అడ్డుకోలేకపోయారనీ ఘాటు విమర్శలు

నీటి విడుదల పై మూడు రోజుల్లో స్పష్టమైన హామీ ఇవ్వాలీ

లేదంటే ఉద్యమం మరింత తీవ్రతరం

వైసిపి నేతలు శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు







బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 01 ,(రిపబ్లిక్ న్యూస్):- మన భూభాగంలో శ్రీశైలం ప్రాజెక్టు నుంచి ఇతర ప్రాంతాలకు నీటిని తరలించి కృష్ణా డెల్టాకు సాగునీరు అందిస్తు కనీసం రాయలసీమ ప్రజలకు గుక్కెడు నీళ్లు ఇవ్వలేని చంద్రబాబు రాయలసీమ ద్రోహి కాదా? అని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వం రోజుకు మూడు, నాలుగు టియంసిల నీటిని తరలిస్తున్న కూటమి ప్రభుత్వం కనీసం అడ్డుకున్న పాపనా పోలేదనీ దుయ్యబట్టారు.మంగళవారం శిల్పా చక్రపాణి రెడ్డి నేతృత్వంలో చేపట్టిన వెలుగోడు ప్రాజెక్టు ముట్టడి రైతు శంఖారావానికి వైసీపీ శ్రేణులతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి రైతులు భారీ ఎత్తున తరలివచ్చారు. వారితో పాటు వైసీపీ నేతలు పిపి నాగిరెడ్డి శిల్పా భువనేశ్వర్ రెడ్డి శిల్పా కార్తీక్ రెడ్డి, శశికళ రెడ్డి, మండల నాయకులు ఎంపిపి దేరెడ్డి సంజీవరెడ్డి , మండల కన్వీనర్ బారెడ్డి భాస్కర్ రెడ్డి, సుజాతమ్మ దేశూ వెంకటరామిరెడ్డిలు పాల్గొన్నారు.రైతు శంఖారావానికి పోలీసులు అడుగడుగునా పోలీసులు ఆంక్షలు విధించి అడ్డుకున్నా తగ్గేదే.. లేదంటూ రైతులు కదం తొక్కారనీ వారు అన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో రాయలసీమ ప్రజలకు సాగు సాగు,త్రాగునీరు ఇవ్వాల్సిందేనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ అని ప్రకటన చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎక్కడైనా రైతులు సుఖంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. వెలుగొండ ప్రాజెక్టు తామే నిర్మించానన్నట్టు గొప్పలు చెప్పడం సరికాదన్నారు. మొదట భూమి పూజ పేరుతో టెంకాయ కొట్టి.. ఆతర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డిలు ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగవంతం చేసి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ఆయన ఇప్పుడు గుమ్మడికాయ కొట్టి తానే ప్రాజెక్టులను పూర్తి చేశానని సాష్టాంగ నమస్కారం చేస్తున్నారని ఎద్దేవ చేశారు. ఆయన రాయలసీమ రైతాంగానికి సాష్టాంగ నమస్కారం చేయాలన్నారు. వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సమయంలో అక్కడి రైతాంగానికి సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రజలకు కనీసం త్రాగునీటికి కూడా అడుక్కోవలసిన దౌర్భాగ్య దుస్థితి ఏర్పడిందని వారు మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు ఒక్కో ప్రాంతాన్ని ఒక్కో విధంగా చూస్తున్నారని ఇది మీకు న్యాయమా? అని మాజీ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. కలెక్టర్ నీరు విడుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు రోడ్లపై నిరసన తెలియజేయడం జరుగుతుందన్నారు. 11 టీఎంసీల వాటా నీరు వస్తే త్రాగేందుకు 5టీఎంసీలు, కేసీ కెనాల్ కు 6టీఎంసీలు నీరు అందించే అవకాశం ఉందన్నారు. కానీ ఇక్కడి రైతులకు ఇంతటి అన్యాయం జరుగుతుంటే తెలుగుదేశం నాయకులు ఒక్కరుకూడా నోరు మెదపలేదని ఇది దురదృష్టం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కూడా తామే సాగునీరు ఇప్పించామని ప్రగల్భాలు పలుకుతున్న మన జిల్లా ఎమ్మెల్యేలు ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారని వారు మండిపడ్డారు. ఏ ఒక్క ఎమ్మెల్యే నైనా రైతుల పంట పొలాలు పరిశీలించే దమ్ము.. ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంట పొలాలు బీటలు వారి రైతుల కళ్ళల్లో కన్నీరు వస్తుందని ఇవి మీకు కనిపించడం లేదా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అన్యాయం చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందా? లేదా? అని రైతులను ప్రశ్నించారు. మీరు సాగు, త్రాగునీరు అందిస్తే ఉద్యమాలు చేయాల్సిన అవసరం తమకు లేదని పేర్కొన్నారు. పోలీసులు తమను ఎన్నిసార్లు అడ్డుకున్నా భయపడే ప్రసక్తేలేదు పోరాటం చేస్తూనే ఉంటామని వారు స్పష్టం చేశారు. రైతులకు అన్యాయం జరిగితే సహించే ప్రసక్తేలేదన్నారు. అన్నదాతల హక్కుల కోసం ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం వారు స్పష్టం చేశారు. సాగునీరు,త్రాగునీరుమా హక్కు! మా గొంతులు ఎండిపోతున్నాయి...నీటిని విడుదల చేసి మా గొంతుల్ని, మా పొలాల్ని తడపండని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి కోరారు. మాజిల్లా ప్రజల త్యాగాలు, భూదానాల ఫలితంగా శ్రీశైలం ప్రాజెక్టు నిర్మిస్తే..ఈ రోజు అదే ప్రాజెక్టు పక్కనున్న మా రైతులు సాగునీరు, త్రాగునీరు కోసం రోడ్లెక్కి అడుక్కోవాలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి కోసం ఈ ప్రాజెక్టు? నాగార్జున సాగర్‌కు నీళ్లిస్తారు... విద్యుత్ ఉత్పాదనకు వాడతారు... తెలంగాణకు, కృష్ణా డెల్టాకు తరలిస్తారు... కానీ, ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రాయలసీమ బిడ్డలకు మాత్రం ఒక్క బొట్టు నీరివ్వరా? ఇది దుర్మార్గం కాదా?“ అని ప్రశ్నించారు.



ప్రజల గుండెల నిండా రాజన్న సంక్షేమం

ఆ స్వప్నం వన్నె తరగని జ్ఞాపకం

ప్రజా పాలనలో వైఎస్ఆర్ తనదైన ముద్ర

తరతరాలకు గుర్తుండే ఆ మోము చిహ్నం

నీ మరణం అణగారిన వర్గాల్లో వెలిగే దీపంజలి

నేడు వర్ధంతి సందర్భంగా వైయస్సార్ కు ఘన నివాళులు



అనంతపురం బ్యూరో “ రిపబ్లిక్ “ ప్రత్యేక కథనం

ప్రజా ప్రస్థానం .. వైఎస్సార్ రాజకీయ ప్రస్థానానికి పునాది

చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు ప్రజల కష్టాలను తెలుసుకుంటూ సాగిన చారిత్రాత్మక యాత్ర

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన “ ప్రజా ప్రస్థానం “ పాదయాత్ర రాష్ట్ర రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసింది. 2003 ఏప్రిల్ 9న రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ప్రారంభమైన ఈ యాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు సాగింది. దాదాపు 60 రోజులకు పైగా కొనసాగిన పాదయాత్రలో వైఎస్సార్ ప్రజల మధ్య నడుస్తూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.రైతులు, కూలీలు, మహిళలు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని వారికి భరోసా కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో మమేకమై వారి కష్టాలను తెలుసుకోవడం ద్వారా ప్రజలతో వైఎస్సార్‌కు మరింత బలమైన అనుబంధం ఏర్పడింది.

ప్రజల సమస్యలను దగ్గరగా చూసిన ఈ పాదయాత్ర అనంతరం వైఎస్సార్ పాలనా విధానాలపై ప్రభావం చూపింది. ప్రజల్లో కొత్త నమ్మకాన్ని కల్పించిన “ ప్రజా ప్రస్థానం “ కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించింది. అందుకే వైఎస్సార్ రాజకీయ జీవితంలోనే కాదు.. తెలుగు రాష్ట్రాల రాజకీయ చరిత్రలోనూ ఈ పాదయాత్రకు ప్రత్యేక స్థానం లభించింది.ముఖ్యమంత్రిగా ఆయన చేపట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఓ మేలు రాయిగా నిలిచాయి అని చెప్పవచ్చు.

నేడు వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులు, అభిమానులు నివాళులు అర్పించి, ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలలోని వైఎస్సార్ అభిమానులు, నాయకులు ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

సాగునీటి వనరులను పెంచేందుకు “ జలయజ్ఞం “

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇస్తూ రైతులకు ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయ రుణాలకు సంబంధించిన పలు చర్యలను ప్రభుత్వం చేపట్టింది. రైతుల సాగు అవసరాలకు విద్యుత్ కీలకమనే ఉద్దేశంతో ఉచిత విద్యుత్ పథకానికి ప్రాధాన్యం ఇచ్చారు.సాగునీటి వనరులను పెంచేందుకు “ జలయజ్ఞం “ కింద పలు ప్రాజెక్టులను చేపట్టారు. దీర్ఘకాలంలో సాగు విస్తీర్ణాన్ని పెంచడం, వ్యవసాయంపై ఆధారపడే కుటుంబాలకు నీటి భద్రత కల్పించడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యాలుగా నిలిచాయి.రైతుల ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు రుణాలకు సంబంధించిన చర్యలు చేపట్టడంతో పాటు వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వ ప్రాధాన్యాల్లో ఒకటిగా పరిగణించారు. వర్షాధార వ్యవసాయంపై ఆధారపడే ప్రాంతాలకు సాగునీటి వసతుల ప్రాధాన్యాన్ని ప్రభుత్వం గుర్తించింది.

ఆరోగ్యశ్రీ.. పేదలకు వైద్య భరోసా

పేద కుటుంబాలలోని వ్యక్తులకు అనారోగ్యం పాలయినప్పుడు వైద్య ఖర్చులు ఆర్థిక భారంగా మారకుండా చూడాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేశారు. గుర్తించిన వ్యాధులకు సంబంధించి ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందించే విధానం తీసుకొచ్చారు. అత్యవసర వైద్య పరిస్థితుల్లో వేగంగా సేవలు అందించేందుకు 108 అంబులెన్స్ వ్యవస్థను విస్తరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు 104 సేవలను కూడా అమలు చేశారు.ఆరోగ్య రంగంలో ఈ కార్యక్రమాలు పేద కుటుంబాలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో కీలకంగా నిలిచాయి.

ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరమయ్యే విద్యార్థులకు సహాయం అందించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ముఖ్యంగా వృత్తి విద్యా కోర్సుల్లో చేరే పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఫీజుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించే విధానాన్ని చేపట్టింది.

ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దీనిని అమలు చేసింది.

వైఎస్ఆర్ పాలనలో సంక్షేమం అభివృద్ధికి ప్రాధాన్యం

గృహ వసతి లేని పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హులైన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ సహాయం అందించారు.సొంత ఇల్లు పేద కుటుంబానికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పిస్తుందనే ఉద్దేశంతో గృహ నిర్మాణ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. పెద్ద సంఖ్యలో కుటుంబాలకు గృహ నిర్మాణ సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు.

సంక్షేమంతో పాటు అభివృద్ధి వైఎస్ఆర్ పాలనలో సంక్షేమ పథకాలతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. సాగునీటి ప్రాజెక్టులు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో ప్రభుత్వ కార్యక్రమాలను విస్తరించారు. అభివృద్ధి ప్రయోజనాలు గ్రామీణ ప్రాంతాలకు చేరాలనే లక్ష్యంతో సాగునీరు, రహదారులు, విద్య, వైద్యం వంటి రంగాలకు సంబంధించిన కార్యక్రమాలను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లింది.

హెలికాప్టర్ ప్రమాదం.. విషాదం

2009 సెప్టెంబర్ 2న ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ఆర్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ నల్లమల అటవీ ప్రాంతంలో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో వైఎస్ఆర్‌తో పాటు ప్రయాణిస్తున్న ఇతరులు కూడా మృతి చెందారు.

ఆయన మరణవార్త వెలువడిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా విషాదం నెలకొంది. రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, వివిధ వర్గాల ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు. ప్రజలతో సుదీర్ఘంగా రాజకీయ అనుబంధం కొనసాగించిన కారణంగా ఆయన మరణం తర్వాత కూడా .. వైఎస్ఆర్ పేరు కొనసాగుతుండడం గమనార్హం

మహానేత వైఎస్సార్.. ప్రజల గుండెల్లో చిరస్థాయి

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, సంక్షేమమే పాలనకు ప్రధాన లక్ష్యంగా పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. యెడుగూరి సందింటి రాజశేఖర్‌రెడ్డి 1949 జూలై 8న జన్మించారు. వైద్య విద్యను పూర్తి చేసి వైద్యుడిగా సేవలందించిన ఆయన, పులివెందులలో చారిటబుల్ ఆసుపత్రిని ఏర్పాటు చేసి పేదలకు వైద్య సేవలు అందించారు. 1978లో పులివెందుల నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర మంత్రిగా పలు కీలక శాఖలను నిర్వహించారు. 2003లో మండుటెండలో చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు సుమారు 1,400 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ యాత్ర ఆయనను ప్రజలకు మరింత చేరువ చేసింది. 2004లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి మే 14న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2009లో రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన పాలనలో పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుపేదలకు ఆరోగ్యశ్రీ, సాగునీటి ప్రాజెక్టుల కోసం జలయజ్ఞం, రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు గృహ నిర్మాణం వంటి సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం లభించింది. ప్రజలతో మమేకమై వారి కష్టాలను తెలుసుకోవడం, పేదలు, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడం వైఎస్సార్ పాలనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చాయి. 2009 సెప్టెంబర్ 2న హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మృతి చెందడం రాష్ట్ర రాజకీయాల్లో విషాదాన్ని నింపింది. అయితే ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం కారణంగా వైఎస్సార్ నేటికీ ప్రజల జ్ఞాపకాల్లో నిలిచారు.

వర్ధంతి సందర్భంగా స్మరణ

వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు, రాజకీయ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఆయన చిత్రపటాలకు నివాళులర్పించనున్నారు. పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు, అన్నదానాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ఆయనను స్మరించుకోనున్నారు.

రైతు సంక్షేమం, పేదల ఆరోగ్యం, విద్యార్థుల ఉన్నత విద్య, గృహ వసతి, సాగునీటి వనరుల అభివృద్ధి వంటి అంశాలను పాలనలో ప్రాధాన్యంగా తీసుకురావడం ద్వారా వైఎస్ఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. నాయకుడిగా జీవితం ముగిసినా కూడానూ ఆయన అందించిన పాలన వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తో రాష్ట్రంలో కొనసాగుతూనే ఉంటుంది. అయితే వై.ఎస్. రాజశేఖరరెడ్డి రాజకీయ ప్రస్థానం ఒక అధ్యాయంగా చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోయింది.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com